ప్రజాశక్తి

గురువారం 21 నవంబర్ 2024 8 పేజీలు



ప్రకాశం



బాపట్ల



ర్యాలీని ప్రారంభిస్తున్న కలెక్టర్ తమీమ్అన్సారియా, ఎస్పీ దామోదర్

ప్రపంచ యవనికపై

జిల్లా బిడ్డలు ప్రకాశించాలి

- ప్రతి ఆడబిడ్డ డిగ్రీ వరకైనా చదవాలి
- బంగారు బాలోత్సవాల ముగింపులో కలెక్టర్ తమీమ్అన్సారియా వెల్లడి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రపంచ యవనికపై అన్ని రంగాలలో జిల్లా బిడ్డలు ప్రకాశించాలని కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా ఆకాంక్షించారు. ఈ దిశగా ఆరోగ్య, సురక్షిత, సంతోషకరం, సాధికారతతో కూడిన బాల్యాన్ని జిల్లాలోని బాలలందరికీ ఇవ్వాలన్న లక్ష్యంతోనే 'బంగారు బాల్యం' కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆమె తెలిపారు. బంగారు బాలోత్సవాలు ముగింపు సందర్భంగా రవిప్రియా మాల్ నుంచి పివిఆర్ బాలుర ఉన్నత పాఠశాలలకు నిర్వహించిన ర్యాలీని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. వారం రోజులపాటు నిర్వహించిన బంగారు బాలోత్సవాలు ముగింపు సందర్భంగా పివిఆర్ బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం జరిగిన సభలో కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి ఆడబిడ్డ కనీసం డిగ్రీ చదవాలని, జీవితంలో అత్యున్నత స్థాయికి వెళ్లాలని ఆకాంక్షించారు. ఈ దిశగా అంగన్వాడీలు, పాఠశాలల్లో పిల్లలకు అనుకూలమైన వాతావరణం కల్పించి మెరుగైన విద్య, భోజనం అందించడంపై దష్టి సారించామన్నారు. బాలలపై నేరాలు జరగకుండా, వారు బాలకార్మికులుగా మారకుండా చూడాల్సిన బాధ్యత సమాజంలోని ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. బాలకార్మిక, ▶ 2లో

ఏ రోడ్డెక్కినా బాదుడే.?

- భవిష్యత్‌లో జిల్లాస్థాయి రోడ్లకూ టోల్ పెడతామంటున్న సిఎం..
- ఇప్పటికే జాతీయ రహదారుల టోల్‌తో ఎటు వెళ్లినా బాదుడే..
- డబ్బులు లేవనే సాకుతో కొత్త భారాలకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం



ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

జాతీయ రహదారిపై 50 నుంచి 70 కిలోమీటర్లు ప్రయాణిస్తే టోల్‌గేట్లు వస్తున్నాయి. అక్కడ కారు నుంచి లారీ వరకు రూ.90 నుంచి టోల్ ఫీజు వసూలు చేస్తున్నారు. జేబులో డబ్బులున్నాయా? లేదా? అనే దానితో సంబంధం లేదు. ముందుగానే టోల్‌గేట్‌కు ఖాతాలో డబ్బులు ఉంచుకోవాల్సిందే. లేకుంటే గేటు కూడా ఓపెన్ కాదు. ప్రస్తుతం జాతీయ రహదారుల్లో ప్రయాణించే ప్రతి ఒక్కరికీ టోల్ తప్పడం లేదు. బస్సులో ప్రయాణించినా టిక్కెట్‌పై దాన్ని వసూలు చేస్తున్నారు. టోల్‌ఫీజులు జనానికి భారాలుగా మారాయి. ఇపుడు రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా జిల్లాస్థాయి రోడ్లకూ టోల్‌గేట్లు పెట్టాలని నిర్ణయించింది. ఈ విషయాన్ని సిఎం చంద్రబాబు అసెంబ్లీలోనే ప్రకటించారు. జనాన్ని ఒప్పించాలని, వ్యతిరేకిస్తే అక్కడ జనం గుంతల రోడ్లలో తిరగాల్సి వస్తుందని చెప్పాలని ఎమ్మెల్యేలకు సూచించారు. గోదావరి జిల్లాలో ప్రయోగాత్మకంగా చేపట్టనున్నట్లు వెల్లడించారు. అంటే భవిష్యత్ ఏ రోడ్డెక్కినా బాదుడే బాదుడు.

గతంలో 'బాదుడే బాదుడు' నినాదాన్ని తెలుగుదేశం పార్టీ తీసుకొని ఎన్నికల దాకా వైసిపి ప్రభుత్వంపై యుద్ధం చేసింది. ఇప్పుడు ఆ బాదుడు పర్వం పాలకపక్షమే స్వీకరించింది. అధికారంలోకి రాగానే భారాలు వేయడానికి ఏ మాత్రం వెనుకాడటం లేదు. విద్యుత్ ట్రూఅప్ ఛార్జీలు ఇప్పటికే వసూలు చేయాలని నిర్ణయించారు. కొత్తగా రోడ్ల మరమ్మతులు చేయాలంటే డబ్బులు లేవనే సాకుతో భారాలు వేయడానికి సిద్ధమయ్యారు. జిల్లా రోడ్లకు టోల్‌గేట్లు పెడితే ఇక తిరిగేదేనా? ఇంట్లో నుంచి బయటకు వచ్చి రోడ్డెక్కితే బాదుడు తప్పదు. ప్రస్తుతం జిల్లా దాటి ఎక్కడకు వెళ్లాలన్నా ఎటు పోయినా టోల్‌గేటు వస్తోంది. ఒంగోలు నుంచి నెల్లూరుకు చేరే లోపు రెండు చోట్ల గేట్లు ఉన్నాయి. టంగుటూరు వద్ద ఒకటి ఉండగా కావలి వద్ద మరొకటి ఉంది. విజయవాడకు వెళ్లాలంటేనూ రెండు చోట్ల పన్ను చెల్లించాల్సిందే. ఇక జిల్లాలో పశ్చిమాన ఉన్న రహదారిలో మార్కాపురం వద్ద ఒక టోల్ గేటు ఉండగా పామూరు సమీపంలో మరో టోల్‌గేటు ఉంది. కొత్తగా సిఎస్‌పురం, పామూరు, కందుకూరు మీదుగా శింగరాయకొండకు మరో జాతీయ రహదారి నిర్మాణంలో ఉంది. దీనికి కూడా టోల్‌గేటు రానుంది. జిల్లాస్థాయి రహదారులంటే జిల్లా కేంద్రం నుంచి నియోజకవర్గ కేంద్రాలకు వెళ్లేవిగా ఉన్నాయి. రానున్న కాలంలో వాటికి తప్పదు. ఒంగోలు-కర్నూలు రహదారి విస్తరణ ప్రతిపాదన చాలా కాలంగా ఉంది. దీన్ని నాలుగు వరుసలకు విస్తరిస్తే టోల్‌గేట్లు జిల్లా పరిధిలో కనీసం రెండు చోట్ల పెట్టే అవకాశం లేకపోలేదు. జిల్లాలో ఆర్అండ్‌బి పరిధిలో 2,684 కిలోమీటర్ల పొడవున రహదారులున్నాయి. వీటిని మరమ్మతుల చేయడానికి మొదటి దశలో రూ.13.76 కోట్లు కేటాయించారు. రెండో దశలో రూ.11.40 కోట్లతో మరమ్మతులు చేపట్టాలని నిర్ణయించారు. రెండో దశకు ▶ 2లో

ఆ డీలర్లే టార్గెట్.!

- రేషన్ షాపులపై తెలుగు తమ్ముళ్ల కన్ను
- టిడిపి నేతలు తీసుకోవాలనుకుంటున్న దుకాణాలపై అధికారులతో దాడులు..
- కేసులు నమోదు చేయించి.. డీలర్‌షిప్ రద్దు చేస్తున్న వైనం



ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

కూటమి ప్రభుత్వంలో గ్రామాల వారీగా ఆదాయ వనరులపై దృష్టి పెట్టిన తెలుగు తమ్ముళ్లు నెలనెలా ఆదాయాన్నిచ్చే రేషన్‌షాపులపైనా దృష్టి పెట్టారు. జిల్లాలోని నియోజకవర్గాల వారీగా తమకు ప్రత్యర్థులుగా ఉన్న వారు, తమకు అనుకూలంగా లేని వారి రేషన్‌షాపులను చేజిక్కించుకునే ప్రయత్నాలు సాగిస్తున్నారు. జిల్లాలో కొందరు డీలర్లు మరణించడం, కొందరు డీలర్‌షిప్ నుంచి తప్పుకోవడం, కొందరు బియ్యం తరలిస్తూ పట్టుబడటం.. లాంటి కారణాలతో జిల్లాలో సుమారు 190 వరకు రేషన్ డీలర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. చాలాకాలంగా సదరు షాపు డీలర్ల నియామకాలు జరగలేదు. త్వరలోనే జిల్లాలో ఉన్న రేషన్ డీలర్ల స్థానాలలను భర్తీ చేయనున్నారు. ఈ లోపు అధికారం అండగా గ్రామాల్లో తమకు ప్రత్యర్థులుగా ఉన్న వారి నుంచి డీలర్‌షిప్‌ను తప్పించి వాటన్నింటినీ తామే కైవసం చేసుకునే ప్రయత్నాలను తెలుగు తమ్ముళ్లు ప్రారంభించారు. ఇందులో భాగంగా తాము తప్పించాలనుకుంటున్న డీలర్ల వద్దకు స్థానిక వీఆర్వోను పంపించి.. రాజీనామా చేయాలని ఆ డీలర్లకు చెప్పిస్తున్నారు. లేకపోతే కేసులు నమోదు చేయించి కోర్టుల చుట్టూ తిప్పుతామని నేతల మాటగా చెబుతున్నారు. భయపడిన కొంతమంది రేషన్ డీలర్లు రాజీనామాలు చేశారు. రాజీనామా చేయని మిగిలిన కొంతమంది డీలర్లపై ఏదొక కారణం చూపించి.. కేసులు నమోదు చేయించి.. వారి డీలర్‌షిప్‌లను తొలగిస్తున్నారు. ఇది గ్రహించిన డీలర్లు ఎలాంటి అవకతవకలకు పాల్పడకుండా జాగ్రత్తగా ఉంటున్నా.. సదరు షాపును ఆశిస్తున్న వారే రేషన్ బియ్యం తీసుకొచ్చి డీలర్ ఇంటి ముందు పెట్టి అక్రమ రవాణా అంటూ.. పోలీసులకు చెప్పి అక్రమ కేసులు బనాయిస్తున్నరనే ఆరోపణలూ ఉన్నాయి. ఇదంతా ఒక పథకం ప్రకారం జరుగుతోంది.

జిల్లాలోని చెరుకుపల్లి మండలం, గుల్లపల్లి గ్రామంలో ఒక రేషన్ షాప్ వద్దకు కొన్ని రోజుల క్రితం అర్ధరాత్రి సమయంలో తెల్ల గోతాలలో నింపిన రేషన్ బియ్యాన్ని ఒక రిక్షాపై కొందరు వ్యక్తులు తీసుకొచ్చారు. స్థానిక రెవెన్యూ అధికారి కి సమాచారం ఇచ్చి సదరు రేషన్ డీలరు బియ్యాన్ని అమ్ముతున్నాడని స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే స్థానిక పోలీసులు రేషన్ డీలర్ ఇంటి ఎదురుగా ఉన్న రేషన్ బియ్యాన్ని సెల్‌ఫోన్లలో ఫోటోలు తీసి రిక్షా బండిని చెరుకుపల్లి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఉదయాన్నే రేషన్ డీలర్‌ను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి 'నీ దగ్గర రేషన్ బియ్యం దొరికాయి, నీ మీద కేసు కడతాం' అని ఎస్ఐ తెలిపారు. ఆ రేషన్ బియ్యం తనవి కాదని డీలర్ చెప్పినా కేసు నమోదు చేశారు. రెవెన్యూ అధికారులు డీలర్‌ను సదరు సస్పెండ్ ▶ 2లో

బాలికపై అత్యాచారం కేసులో 20 ఏళ్ల కఠిన కారాగారశిక్ష

▶ 8లో

తుపాన్ నేపథ్యంలో భారీ వర్షాలు కురిసే అవకాశం

▶ 8లో

రూ.1.5 లక్షల లంచం తీసుకుంటూ..

ఏసీబీకి చిక్కిన వాణిజ్య పన్నుల శాఖ డిపిసీ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్



శ్రీనివాస్ ప్రసాద్

రూ.1.50 లక్షలు లంచం తీసుకుంటూ ఒంగోలు వాణిజ్య పన్నుల శాఖ డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ ఏసీబీ అధికారులకు బుధవారం పట్టుబట్టారు. ఏసీబీ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఒంగోలు వాణిజ్య పన్నుల శాఖలో డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్‌గా కెఎస్.శ్రీనివాస్ ప్రసాద్ పనిచేస్తున్నారు. స్థానిక ట్రేడింగ్ కంపెనీకి డిఏసి నోటీసు ఇచ్చి పెనాల్టీ విధించారు. పెనాల్టీ లేకుండా చేయటానికి డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ రూ.లక్షా 50 వేలను ఫిర్యాది, యజమాని సిహెచ్.శ్రీధర్ వద్ద లంచం డిమాండ్ చేశారు. లంచం ఇవ్వటం ఇష్టం లేని శ్రీధర్ ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. బుధవారం నాడు ఒంగోలు లోని కార్యాలయంలో ఫిర్యాదు దారు నుంచి డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ రూ.1.50 లక్షలు లంచం తీసుకుంటుండగా ఏసిబి డిఎస్‌పి పి.రామచంద్రరావు ఆధ్వర్యంలో అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు. దాడులలో ఏసిబి ఇన్‌స్పెక్టర్ శేషు, ఎస్సైలు జెబిఎన్ ప్రసాద్, షేక్ మస్తాన్ షరీఫ్, సిబ్బంది పాల్గొన్నారు.

ఏ రోడ్డెక్కినా బాదుడే.?

(మొదటిపేజీ తరువాయి)

ఇంకా నిధులు మంజూరు కాలేదు. ఏదేమైనప్పటికీ జిల్లాలో కీలకమైన రోడ్లపై రానున్న కాలంలో టోల్‌గేట్లు తప్పవని స్పష్టమవుతోంది. జిల్లా కేంద్రం నుంచి ఎటు వెళ్లినా ఎక్కడో చోట టోల్‌గేట్ల బాదుడు తప్పదు. ఈ నిర్ణయంపై మధ్యతరగతి వర్గాల్లో చర్చ మొదలైంది. జాతీయ రహదారిపై ఉన్న టోల్‌గేట్లతోనే ఫీజులు భారీగా ఉన్నందున లబోదిబోమంటున్నారు.

మద్యం సీసాలు స్వాధీనం

ప్రజాశక్తి-కురిచేడు

బెల్ట్ షాపుల దాడులను ఎక్సైజ్ అధికారులు దాడులను తీవ్రతరం చేశారు. అందులో భాగంగానే మండలంలోని కురిచేడు, కల్లూరు, ఆవులమంద గ్రామాల్లో బెల్ట్ షాపులపై దాడి చేశారు. కురిచేడులోని వినుకొండ దారిలో ఉన్న ఒక బెల్ట్ షాపుపై దాడి చేసి 12 మద్యం సీసాలను దర్శి పోయే దారిలో ఒక బెల్ట్ షాపుపై 20 బాటిళ్లను స్వాధీనపరచుకున్నట్టు దర్శి ఎక్సైజ్ సీఐ కే శ్రీనివాసరావు, కానిస్టేబుళ్లు కే ఏడుకొండలు, శ్రీనివాసులు, ఎం శ్రీనివాసులు పాల్గొన్నారు.

ప్రపంచ యవనికపై..

జిల్లా బిడ్డలు ప్రకాశించాలి

(మొదటిపేజీ తరువాయి)

బాల్య వివాహాల బారినపడే వారికి బంగారు బాల్యం మాత్రమే కాకుండా బంగారు భవిష్యత్తు కూడా ఉండేలా ఆయా పిల్లలపై ప్రత్యేక దష్టిపెట్టి వ్యక్తిగత ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు. ఎస్‌పి ఏఆర్ దామోదర్ మాట్లాడుతూ, పిల్లలను ఉత్తములుగా తీర్చిదిద్దడంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తమ వంతు కషి చేయాలన్నారు. విద్యార్థులు సెల్ ఫోన్లు అవసరం మేరకే వినియోగించాలని, ఫోన్లో అనవసరమైన/తెలియని వాటి జోలికి వెళ్ళరాదన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు బత్తుల పద్మావతి మాట్లాడుతూ సుస్థిర అభివద్ధి లక్ష్యాలు సాధించాలంటే ప్రతిఒక్కరూ చదువుకోవాలన్నారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ పీడీ కె. మాధురి, సార్డ్స్ ప్రతినిధి సునీల్ జిల్లాలో వారం రోజుల పాటు చేపట్టిన బంగారు బాల్యం బాలోత్సవాల కార్యక్రమాలపై వివరించారు. కార్యక్రమంలో సంయుక్త ఆర్ గోపాలకృష్ణ, ఏఎస్‌పి(అడ్మిన్) కె.నాగేశ్వర రావు, ఒంగోలు ఆర్డీఓ కె.లక్ష్మి ప్రసన్న, డిఆర్‌డిఏ, మెప్మా పీడీలు టి.వసుంధర, టి.రవి కుమార్, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ కె.వెంకటేశ్వర రావు, బిసి కార్పొరేషన్ ఈడి వేంకటేశ్వర రావు, జిల్లా విద్యా శాఖాధికారి కిరణ్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆ డీలర్లే టార్గెట్.!

(మొదటిపేజీ తరువాయి)

చేసి.. ఈ-పాస్ మిషన్, కాటా, నిల్వ ఉన్న సరుకులను తీసుకెళ్లారు.

ప్రస్తుతం రేషన్ డీలర్లు రేషన్ సరుకులను ఇవ్వడం లేదు. ఎండియూ వాహనం ద్వారా మాత్రమే పంపిణీ జరుగుతోంది. అయిన ప్పటికీ రేషన్ డీలర్లను తొలగిం చాలనే ఉద్దేశంతో అధికారుల ద్వారా అక్రమ కేసులు నమోదు చేయిస్తున్నారు. ఒక్క చెరుకు పల్లి మండలంలోనే 15 పైగా షాపులపై ఇలా బెదిరింపులు చేసి, కేసు నమోదు చేయించి తొలగించారు. ఇంకా తాము అనుకున్న షాపులలో డీలర్లను తొలగించేందుకు అధికార పార్టీ నేతలు కుయుక్తులు పన్నుతున్నారు. రేపల్లె నియోజకవర్గంలో 100కు పైగా రేషన్ షాపులను చేజిక్కించుకొనేందుకు తెలుగు తమ్ముళ్లు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు.

OR 21R.54 నోటీసు

ఒంగోలు అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

EP No : 84/2019

OS No : 140/2018

కేశవరపు వెంకట నారాయణరెడ్డి ...DHR

మరియు

బొమ్మిరెడ్డి సుధాకరరెడ్డి .....JDR

To

బొమ్మిరెడ్డి సుధాకరరెడ్డి S/o వెంకటసుబ్బారెడ్డి,
హిందూ, వయస్సు 45 సంవత్సరాలు,
R/O D.No : 58-7-1/A,సంతపేట ఒంగోలు.

పై నెంబరు EPలో డి.హెచ్.ఆర్ తన డిక్రీ బాకీ వసూలు నిమిత్తం ఈపీని దాఖలు చేసి మీకు ఎన్ని పర్యాయములు నోటిసు పంపినను మీకు జారీ కానందున కోర్టు వారు మీ నోటీసు నిమిత్తం తే 28-11-2024 కు వాయిదా వేసి ఉన్నారు. ఆరోజు ఉదయం 10.30 నిమిషాలకు పైకోర్టులో స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియజేసుకోనవలెయను అట్లుకానీ యెడల మీపరోక్షమున కేసు తీర్మానించబడునని తెలియజేయడమైనది

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
కరవది రాఘవరావు
DHR తరఫు అడ్వకేట్, ఒంగోలు

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No : 493/2023

యాసం పెద్ద లక్ష్మిరెడ్డి ..వాది

వర్సస్

శ్రీరాం రాజశేఖర్ ..ప్రతివాది

టు,

ప్రతివాది చిరునామా

శ్రీరాం రాజశేఖర్ తండ్రి వెంకటేశ్వర్లు,
C/o కావడి చిన్న గురువయ్య,
డోర్ నెం 8-17-161, ఎస్.టి కాలనీ,
ఎల్ఐసి ఆఫీస్ ఎదురుగా,
గిద్దలూరు పట్టణం మరియు మండలం,
ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలో వాది నీకు కోర్టు నుండి సమన్లు పంపిన తీసుకోనందున ఈ ప్రకటన ద్వారా తెలియజేయడము ఏమనగా పై దావా నందు నీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తేదీ:22-11-2024 న ఉదయం గం. 10:30 నిమిషాలకు పై కోర్టు వారి ఎదుట నీవు స్వయంగా గాని లేదా నీ వకీలు గారి ద్వారా గాని హాజరై నీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో నీ పరోక్షమున తీర్మానించబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ: 22-11-2024

స్థలం : గిద్దలూరు

ఇట్లు
పిడతల రాజశేఖర్ రెడ్డి,
వాది తరుపు అడ్వకేట్,
గిద్దలూరు
సెల్ : **9948897433**

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No : 281/2024

యాసం పెద్ద లక్ష్మిరెడ్డి .. వాది

వర్సస్

శ్రీరాం రాజశేఖర్ ..ప్రతివాది

టు,

ప్రతివాది చిరునామా

శ్రీరాం రాజశేఖర్ తండ్రి వెంకటేశ్వర్లు,
C/o కావడి చిన్న గురువయ్య,
డోర్ నెం 8-17-161, ఎస్.టి కాలనీ,
ఎల్ఐసి ఆఫీస్ ఎదురుగా,
గిద్దలూరు పట్టణం మరియు మండలం,
ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలో వాది నీకు కోర్టు నుండి సమన్లు పంపిన తీసుకోనందున ఈ ప్రకటన ద్వారా తెలియజేయడము ఏమనగా పై దావా నందు నీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడలతేదీ :22-11-2024 న ఉదయం గం. 10:30 నిమిషాలకు పై కోర్టు వారి ఎదుట నీవు స్వయంగా గాని లేదా నీ వకీలు గారి ద్వారా గాని హాజరై నీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో నీ పరోక్షమున తీర్మానించబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ: 22-11-2024

స్థలం : గిద్దలూరు

ఇట్లు
పిడతల రాజశేఖర్ రెడ్డి,
వాది తరుపు అడ్వకేట్,
గిద్దలూరు
సెల్ నెం : **9948897433**

మహారాజశ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

ఓ.యస్.నెంబర్ :79/2024

ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్ పొదిలి ...వాది

వర్సెస్

ఆవులూరి వెంకమ్మ వగైరా ...ప్రతివాదులు

To,

D3) కోడె చిన్న యోగయ్య తండ్రి పుల్లయ్య
నాగరాజు కుంట గ్రామం కొనకనమిట్ల మండలం,
ప్రకాశం జిల్లా.

జనరల్ నోటీసు

పైనెంబరు దావాలో వాది దావా లోన్ బాకీ వసూలు నిమిత్తం మీ వగైరాలపై దావా దాఖలు చేయగా మీకు శ్రీ కోర్టు వారు మీకు ఎన్ని మార్లు నోటీసులు పంపించినను మీకు చేరనందువలన మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు తే:27-11-2024 దికి వాయిదా వేసిఉన్నారు. పై దావాలో మీకు ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల మీరు పై తేదీలో ఉదయం గం.10:30ని.లకు స్వయంగా గాని లాయర్ గారి ద్వారా గాని శ్రీ కోర్టు వారి ముందు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొవలెను. లేనియెడల శ్రీ కోర్టు వారు పై దావాను మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

పొదిలి

తేదీ:16-11-2024.

వాయిదా తేదీ:27-11-2024.

ఇట్లు
ఉడుముల లక్ష్మిరెడ్డి, బి.ఏ,బిఎల్,
వాది తరుపు అడ్వకేట్,
పొదిలి, ప్రకాశం జిల్లా.
సెల్ :**9440202059**

మహారాజశ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఐ.ఏ.నెం:1437/2023

ఓ.యస్.నెంబర్ : 315/2023

రావిపాటి జయమ్మ ... పిటిషనర్/వాది

వర్సెస్

రావిపాటి కోటయ్య వగైరాలు

.. రెస్పాండెంట్ /ప్రతివాదులు

To,

R4, D4. రావిపాటి బ్రహ్మయ్య, తండ్రి చిన్న సుబ్బయ్య, చిలంకూరు గ్రామం, మర్రిపూడి మండలం, ప్రకాశం జిల్లా.

జనరల్ నోటీసు

పైనెంబర్ దావాలో వాది మీ వగైరాలపై దావా షెడ్యూల్ భూమి గురించి పర్మినెంట్ ఇంజక్షన్ నిమిత్తం దావా దాఖలు చేసి ఇంజక్షన్ నిమిత్తం ఐ.ఏ. నెం:1437/2023 పిటీషన్ దాఖలు చేసి ఉన్నారు. పై రెండు వ్యాజ్యములలో శ్రీకోర్టు వారు మీకు ఎన్నిమార్లు నోటీసులు పంపించినను మీకు చేరనందున మీ హాజరు నిమిత్తం శ్రీకోర్టు వారు పైరెండు వ్యాజ్యములను తే : 26-11-22దికి వాయిదా వేసి ఉన్నారు. కాన సదరు తేదీన ఉదయం గం 10:30 ని..లకు మీరు స్వయముగా కాని, లాయర్ ద్వారా కానీ శ్రీ కోర్టు వారి ముందు హాజరై పై రెండు వ్యాజ్యములలో మీకు ఏమైనా అభ్యంతరములు ఉన్న ఎడల పై తేదీన ఉదయం 10:30 నిమిషములకు శ్రీ కోర్టు వారి ముందు హాజరై మీరు స్వయంగా గానీ, లాయర్ గారి ద్వారా కానీ హాజరై తెలుపుకొనవలెను. లేని యెడల పై రెండు వ్యాజ్యములను శ్రీ కోర్టు వారు మీ పరోక్షమున తీర్మానించబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

పొదిలి

తేదీ:16-11-2024.

వాయిదా తేదీ:26-11-2024.

ఇట్లు
ఉడుముల లక్ష్మిరెడ్డి, బి.ఏ,బిఎల్,
వాది తరుపు అడ్వకేట్,
పొదిలి, ప్రకాశం జిల్లా.
సెల్ :**9440202059**

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No : 669/2023

బండ్ల బాల సుబ్బయ్య .. వాది

వర్సస్

సానే శ్రీనివాసులు .. ప్రతివాది

టు,

ప్రతివాది చిరునామా

(ప్రతివాది) సానే శ్రీనివాసులు తండ్రి సుబ్బయ్య,
వయసు సుమారు 40 సంవత్సరాలు, హిందూ,
ఫ్రూట్ బిజినెస్, నివాసి 6-13-39/ఎ2,
యాదవ్ స్ట్రీట్, రెవిన్యూ వార్డు 6, గిద్దలూరు పోస్టు
మరియు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో వాది దావా ప్లైంటు పరిహారం రాగోరి మీ పై గిద్దలూరు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో దావా దాఖలు చేసినందున, సదరు దావాలో మీరు పై కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు వాయిదా 21 తేదీ నవంబర్ నెల 2024 సం.లో ఉన్నది. మీరు ఆ వాయిదా రోజు ఉదయం 10:30 గంటలకు మీరు స్వయంగా గాని లేదా మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది, లేని చో మీపరోక్షమునందు దావా విమర్శించి తీర్మానించ బడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు

తేదీ : 20-11-2024

ఇట్లు
శ్రీ షేక్ యాసిన్ బాషా,
వాది తరుపు అడ్వకేట్,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.
సెల్ నెం. **9346513649**

మహారాజశ్రీ ఒంగోలు ఫ్యామిలీ జడ్జి వారి కోర్టు మరియు 8వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

Crl mpNo 415/2024,

Crlmp No 416/2024,

Crlmp No 417/2024, IN

MC NO 5/2022

అంగలకుర్తి సుజాత మరియు ఇతరులు... పిటిషనర్స్

మరియు

అంగలకుర్తి వెంకటేష్ ....రెస్పాండెంట్

To

అంగలకుర్తి వెంకటేష్ S/o (లేటు) చిన్న చెన్నయ్య,
R/o డోర్ నెంబర్ 4-106, తిమ్మాయపాలెం గ్రామం మరియు మండలం, బాపట్ల జిల్లా,

పై కేసులో పిటిషనర్లు భరణము బకాయిలు కోరుచూ పిటిషనర్స్ పై నతెలిపిన కోర్టులో పిటిషనర్లు దాఖలు చేయగా సదరు కేసులో మీకు ఎన్ని పర్యాయములు కోర్టు ద్వారా నోటీసులు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయిచుండుట చేత మీకు పేపరు పబ్లికేషన్ ద్వారా నోటీసు జారీ చేయుటుగాను పై తెలిపిన కేసు దీ 28-11-2024 తేదీకి వాయిదా వేసినారు కావున మీరు పై తేదీన పై కోర్టు వారు ఎదుట ఉదయం 10.30 నిమిషాలకి స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని హాజరై మీ కు గల ఆక్షేపణలు తెలుపవలెను అట్లుకాని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును

ఇట్లు
లింగాల కోటేశ్వరరావు
అడ్వకేట్, ఒంగోలు

మహారాజశ్రీ కర్నూలు 7వ అదనపు జిల్లా జడ్జి కోర్టులో

M.V.O.P. No. 169/2024

కైపావిజయలక్ష్మి వగైరా .... అర్జీదారులు

-Vs-

ప్రసాద్ తుపాకుల వగైరా ... రెస్పాండెంట్లు

1,2 రెస్పాండెంట్లకు నోటీసులు

1) ప్రసాద్ తుపాకుల S/o. పుల్లయ్య, కార్ డ్రైవర్, H.No. 5-201/A, పట్టమీదపాలెం, చీమకుర్తి టౌన్, ప్రకాషం జిల్లా.
2) గుడనాగ మల్లేశ్వర రెడ్డి, S/o. రామకోటిరెడ్డి, కారు ఓనర్, H.No. 2, మెయిన్ రోడ్డు బెల్లకొండ వారి పలెం, తల్లూరు (మం) ప్రకాశం జిల్లా.

పై నెంబర్ M.V.O.P. లో కైపా రామకృష్ణారెడ్డి 02-03-2024 తేదీన రోడ్డు ప్రమాదములో చనిపోయినాడని అతనికి నష్టపరిహారంగా రూ. 20,00,000/- మరియు ప్రమాదము జరిగిన రోజు నుండి 16% P.A. ప్రకారము మరియు కోర్టు ఖర్చులు ఇప్పించమని కోరుతూ అర్జిదారులు అర్జిదాఖలు చేసినారు. ఇందులో 1,2 రెస్పాండెంట్లు అయిన మీకు ఆక్షేపణ ఉన్న 19-12-2024 తేదీ పగలు 10:30 గంటలకు పై కోర్టులో హాజరై తెలుపుకొనవలయును. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానింపబడును.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

కె. వేణగోపల్ రెడ్డి,
అర్జీదారులపరం అడ్వకేటు,
కర్నూలు.

ఆర్డరు 21 రూలు 54 నోటీసు

మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

E.P.No. 1/2023

O.S.No. 15/2019

గనిపినేని హనుమంత రావు - DHR

Vs

గనిపినేని వెంకటేశ్వర్లు - JDR

టు,

గనిపినేని వెంకటేశ్వర్లు, S/o **శేషయ్య,**
సంతోష్ నగర్, కలికివాయి గ్రామం,
శింగరాయకొండ మండలం, ప్రకాశం జిల్లా.

పై తెలిపిన DHR మీ మీద సదరు E.P. అమౌంట్ వసూలు నిమిత్తం పై నెంబరు E.P. ని దాఖలు చేసినందున సదరు పిటీషను పరిహారం కోసం మీ అభ్యంతరములు ఏమైనా ఉన్నయెడల మీరు స్వయంగా గాని, మీ నుంచి సంపూర్ణ సంజాయిషీ పొందిన లాయరు ద్వారా గాని సదరు పిటీషను ప్రత్యుత్తరములు చెప్పగలందుకు **తే22-11-2024దికి** వాయిదా వేయబడియున్నది. కావున పై తేదీన **ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టు వారి యెదుట హాజరై మీ సంజాయిషీ తెలుపుకొనవలసినదిగా మిమ్మల్ని ఆదేశించడమైనది. పై తేది యందు మీరు హాజరు కాని యెడల మీ పరోక్షమందు పై పిటీషనును తీర్మానించెదరు.

వాయిదా : 22-11-2024

పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
శ్రీ టి. గోపాలకృష్ణమూర్తి
DHR తరపు లాయరు

జనరల్ నోటీసు

మహారాజశ్రీ చీరాల సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో యస్.ఓ.పి.నెం.5/2024

గ్రంధి సంధ్య వెంకట నాగదేవి
అలియాస్ గ్రంధి సంధ్య ......పిటీషనర్

ఎదిరి

నిల్ ..... రెస్పాండెంట్

పై తెలిపిన కోర్టులో పై తెలిపిన యస్.ఓ.పి.లో పిటీషనర్ అయిన గ్రంధి సంధ్య వెంకట నాగదేవి అలియాస్ గ్రంధి సంధ్య తన తండ్రిగారైన ఉప్పల చిన్న సుబ్బారావు గారికి రావలసిన ప్రోనోటు బాకీలు నిమిత్తం శ్రీ చీరాల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో చీరాల పట్టణానికి చెందిన గంజిపాలెం వాస్తవ్యుడు **దోరడ్ల లక్ష్మణరావు** గారిపై దాఖలుచేసిన ఓ.యస్.నెం. 255/23, అదే విధముగా డిటో పట్టణానికి చెందిన **చుండూరు రామవిజేత** గారిపై దాఖలు చేసిన ఓ.యస్.నెం. 257/23 మరియు డిటో పట్టణం, మునసబు గారి బజారు, పాపరాజుతోట వాస్తవ్యుడు **శ్రీ ఊటుకూరి రంగనాథం** గారిపై దాఖలు చేసిన ఓ.యస్.నెం.290/23 దావాలలో చేసిన క్లెయిమ్‌లకు గాను వారసత్వ సర్టిఫికెట్‌కై పై తెలిపిన పిటీషన్ దాఖలు చేసుకొన్న దరిమిలా సదరు పిటీషన్ ది.09-12-2024న పై తెలిపిన శ్రీ సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు, చీరాల నందు విచారణార్ధం వాయిదా వేయబడి యున్నది.

కావున వారసత్వ సర్టిఫికెట్ కోసం పిటీషన్ దాఖలు చేసుకొన్న పిటీషన్‌పై ఎవ్వరికైనా ఏమైనా అభ్యంతరాలు, ఆక్షేపణలు ఉన్న యెడల పై తెలిపిన తేది 09-12-2024న ఉదయం గం.10.30లకు హాజరై నేరుగా గాని, తమ న్యాయవాది ద్వారా గాని తమ, తమ అభ్యంతరాలు, ఆక్షేపణలు శ్రీ కోర్టు వారికి తెలుపకొనవచ్చునని ఈ జనరల్ నోటీసు ప్రకటన ద్వారా తెలపడమైనది. లేని యెడల సదరు వారసత్వ సర్టిఫికెట్ పై తమ పరోక్షములో విచారణ జరిపి పిటీషనరుకు వారసత్వ సర్టిఫికెట్ జారీచేయబడునని కూడా ఈ జనరల్ నోటీసు ప్రకటన ద్వారా తెలపడమైనది.

వాయిదా తేది : 09-12-2024

మాడభూషి రామప్రభు,
చీరాల, **న్యాయవాది, పొన్నూరు,**
తేది : 21-11-2024 సెల్ నెం. **9849543562**

అడుగు ముందుకు.. రెండు అడుగులు వెనక్కు..

- తగ్గిన మత్స్యసంపద
- కడలూరు బోట్లతో కష్టాలు
- అందని మత్స్యకార భరోసా
- పూట గడవక అవస్థలు
- నేడు ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం

ప్రజాశక్తి-శింగరాయకొండ

సముద్రంపై ఆధారపడి జీవనం సాగిస్తున్న మత్స్యకారుల జీవనం అడుగు ముందుకు.. రెండు అడుగులు వెనక్కులా తయారైంది. వేటకు వెళితే మత్స్య సంపద దొరక్క, పూట గడవక అవస్థలు పడుతున్నారు. ప్రభుత్వాలు మారినా తమ బతుకులు మారలేదని ఆవేదన చెందుతున్నారు. నేడు ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా ప్రజాశక్తి ప్రత్యేక కథనం...

ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని గుడ్లూరు, ఉలవపాడు, శింగరాయకొండ టంగుటూరు, కొత్తపట్నం, వేటపాలెం, చీరాల వరకూ తీరప్రాంతం ఉంది. ఆయా ప్రాంతాల్లోని మత్స్యకారులు నిత్యం సముద్ర వేటకు వెళ్లి జీవనం సాగిస్తుంటారు. ప్రస్తుతం మత్స్యకారుల పరిస్థితి సముద్రంలో వచ్చే ఆటు– పోటుల్లా ఉంది. గతంలో వైసిపి ప్రభుత్వంలో మత్స్యకారులకు మత్స్యకార భరోసా ఇవ్వకుండా కాలయాపన చేసింది. ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం దానిపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. వేట నిషేధ సమయంలో ఇవ్వాలిన భృతి అందకపోవడంతో మత్స్యకారులు ఆందోళన చెందుతున్నారు. ఈ క్రమంలో తమిళనాడు రాష్ట్రం కడలూరు నుంచి సోనా బోట్లు వచ్చి ఇక్కడ మత్స్య సంపదను దోచుకు పోతున్నాయి. దీంతో స్థానిక మత్స్యకారుల బతుకులు అటు ముందుకు పోలేక ఇటు వెనక్కు రాలేని విధంగా తయారయ్యాయి. స్థానిక మత్స్యకారులు చిన్నచిన్న బోట్లతో వేట సాగిస్తారు. కడలూరు నుంచి వచ్చే భారీ సోనా బోట్లు దెబ్బకు ఇక్కడ మత్స్యకారులు వేట సాగించలేక పోతున్నారు. గతంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వేట నిషేధ సమయంలో డబ్బులు, బియ్యం అందించే వారిని. ఆ తర్వాత వైఎస్. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత పదివేలు మత్స్యకార భరోసా పేరుతో ఇచ్చినట్లు తెలిపారు. ఇప్పుడు అవి ఇవ్వడం లేదన్నారు. ఓ పక్క వర్షాలు, మరో పక్క తుఫాన్లతో వేటకి వెళ్లలేని పరిస్థితిలో ఉన్నామని, ఏదో ఒక రూపంలో తమ కుటుంబాలను ఆదుకోవాల్సిన ప్రభుత్వాలు ఆదిశగా ఆలోచన చేయటం లేదన్నారు. కడలూరు బోట్లు ఇక్కడికి వచ్చి మత్స్య సంపదను దోచుకో పోతుంటే మత్స్యశాఖ అధికారులు, మెరైన్ పోలీసులుపట్టించుకోవడం లేదని తెలిపారు. వేట సాగక పూట గడవక అవస్థలు పడుతున్నట్లు మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తుఫాన్లు వచ్చినప్పుడు, వేట ఆగినప్పుడు తమను ఆదుకోవాలని వారు కోరుతున్నారు. గతంలో సబ్సిడీపై వలలు, బోట్లు ఇచ్చేవారని ప్రస్తుతం ఆ పరిస్థితి లేదని తెలిపారు.


వలకు మరమ్మతులు చేసుకుంటున్న మత్స్యకారులు



పాకల తీరంలో సంచరిస్తున్న కడలూరు సోనా బోటు


నామాల ప్రతిష్టలో మాజీ సర్పంచి గోరంట్ల చిరంజీవి

ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-మద్దిపాడు

మండల పరిధిలోని దొడ్డవరప్పాడు హరిజనవాడలో మాజీ సర్పంచి గోరంట్ల చిరంజీవి ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వరస్వామి నామాల (శంఖు, చక్రాలు) ప్రతిష్టాపన బుధవారం నిర్వహించారు. వేదపండితులు దివి శేషాచార్యులు మంత్రోచ్చారణలతో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోరంట్ల వెంకటరావు, ఉపసర్పంచి ముళ్ళూరి మురళి, గోరంట్ల వెంకటేష్, తెలుగు యువత అధ్యక్షుడు చుండూరి రఘురాం, మాజీ ఎంపిటిసి బెజవాడ వెంకటేశ్వర్లు, చుండూరి కిషోర్, మాజీ సర్పంచి బొమ్మల రామలింగం, పాటిబండ్ల సుబ్బారావు, వార్డు మెంబర్ బొమ్మల శ్రీనివాసరావు, దాసరి శీను, గాలి పేరయ్య, గాలి వెంకటేశ్వర్లు, గోవాడ సురేష్, ఎంపిటిసి బొమ్మల దాస్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

చైతన్య హైస్కూల్ విద్యార్థిని ప్రతిభ

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

మార్కాపురం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో డివిజన్ స్థాయి బంగారు బాలోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన డ్రాయింగ్ పోటీలలో యర్రగొండపాలెం పట్టణంలోని చైతన్య హైస్కూల్‌లో 10వ తరగతి చదువుతున్న పల్లవి అనే విద్యార్థిని తతీయ బహుమతి సాధించింది. తృతీయ బహుమతి సాధించిన పల్లవిని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి.లక్ష్మి, ఉపాధ్యాయులు అభినందించారు.

పోలీస్‌స్టేషన్‌లో వైసిపి నాయకుల ఫిర్యాదు

ప్రజాశక్తి-చీమకుర్తి

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి మరియు వారి కుటుంబ సభ్యులపై టిడిపి, జనసేన నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ స్థానిక పోలీసు స్టేషన్‌లో వైసిపి నాయకులు బుధవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో శాంతి భద్రతలు లోపిం చాయని తెలిపారు. వైసిపిపై దుష్ప్రచారాలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి వేమా శ్రీనివాసరావు, ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు, వైసిపి మండల అధ్యక్షుడు పమిడి వెంకటేశ్వర్లు, వైసిపి మండల నాయకులు క్రిష్టిపాటి శేఖర్ రెడ్డి, కౌన్సిలర్లు తప్పెట బాబూరావు, భీమన వెంకట్రావు, ఎ. రాంబ్రహ్మం, యల్లయ్య, పొదిలి బాల కాశయ్య, సుందరరామిరెడ్డి, పులి వెంకటరెడ్డి, గోపురపు చంద్ర తదితరులు పాల్గొన్నారు.


పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న వైసిని నాయకులు

నూతన గృహ ప్రవేశ వేడుకల్లో ముత్తుముల

ప్రజాశక్తి-కొమరోలు

మండల పరిధిలోని ఎడమకల్లు గ్రామంలో విశ్రాంత కానిస్టేబుల్ మార్క్ నాసర్‌రెడ్డి బుధవారం నూతన గహప్రవేశ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కష్ణ కిషోర్ రెడ్డి పాల్గొని నాసర్‌రెడ్డి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

శిథిలావస్థలో..

తహశీల్దారు కార్యాలయ భవనం

ప్రజాశక్తి-పొన్నలూరు

పొన్నలూరు తహశీల్దారు కార్యాలయ భవనం శిథిలాస్థకు చేరింది. శ్లాబ్ పెచ్చులూడి పడుతున్నాయి. దీంతో భవనంలో విధులు నిర్వహించేందుకు రెవెన్యూ సిబ్బంది భయాందోళన చెందుతున్నారు. ఈ భవనాన్ని సుమారు 40 సంవత్సరాలు క్రితం నిర్మించారు. శిథిలావస్థకు చేరడంతో శ్లాబ్ పెచ్చులూడి పడుతున్నాయి. శ్లాబ్‌లోని ఇసుక సువ్వలు బయటకు కనిపిస్తున్నాయి. వర్షం పడినప్పుడు భవనం ఉరుస్తోంది. రికార్డులు, కంప్యూటర్లను భద్రపరిచేందుకు సిబ్బంది ఇబ్బందులకు ఇరవుతున్నారు. శ్లాబ్ పెచ్చులూడి పడటంతో ఏప్పుడు ఏ ప్రమాదానికి గురికావాల్సి వస్తుందోనని కార్యాలయ సిబ్బంది ఆందోళన చెందుతున్నారు.


శ్లాబు పెచ్చులూడంతో బయట పడిన ఇసుప సువ్వలు

చోరీ కేసులో నిందితులు అరెస్టు

56 గ్రాముల బంగారం స్వాధీనం

ప్రజాశక్తి-కొండపి

బంగారం చోరీ కేసులో నిందితులను అరెస్టు చేసినట్లు ఎస్ఐ ప్రేమకుమార్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. కొండపి వెంకటేశ్వర కాలనీలో నివాస ముంటున్న ముప్పరాజు లక్ష్మీ ఇంట్లో బంగారం చోరీచేశారు. ఈ ఘటనపై బాధితురాలు పోలీసుస్టేషన్ ఫిర్యాదు చేసింది. దీంతో ఎస్ఐ నమోదు చేసి దర్యాప్తు చేపట్టాడు. ఎస్ఐ దర్యాప్తులో లక్ష్మీ ఇంటికి వారి బంధువు శివానీ, శివానీ మిత్రులు శారద, సురేష్ వచ్చిపోయినట్లు తెలిపారు. వారు వెళ్లిన తర్వాత బంగారం కనిపించలేదు. దీంతో ఎస్ఐ తన సిబ్బందితో కలిసి అనకర్లపూడి, మద్దులూరు గ్రామాల మధ్య ముసి వాగు సమీపంలో నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 56 గ్రాములు బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరచనున్నటు ఎస్ఐ తెలిపారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

మండల పరిధిలోని కనపర్తి గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఓ వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్ద నుంచి 19 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు. కనపర్తి గ్రామానికి రాజనీడి రాయుడు అక్రమంగా మద్యం విక్రయిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు దాడులు నిర్వహించినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ దాడుల్లో మద్యం బాటిళ్లను గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

టంగుటూరు : మండల పరిధిలోని కారుమంచి గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న దాసరి మాధవి అనే మహిళను అదుపులోకి తీసుకొని ఆమె వద్ద నుంచి ఐదు మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ నాగమల్లేశ్వరరావు తెలిపారు.

సైబర్ నేరాల నియంత్రణపై అవగాహన

ప్రజాశక్తి - బేస్తవారిపేట

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కంభం సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున తెలిపారు. స్థానిక కేజీబీవీ పాఠశాలలో సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, డ్రగ్స్, మహిళలపై అత్యాచారాల నిర్మూలనపై విద్యార్థులకు బుధవారం అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మొబైల్ ఫోన్ లోకి వచ్చే ఫోన్ నెంబర్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. వాహనదారులు ప్రయాణించేటప్పుడు హెల్మెట్లు తప్పనిసరిగా ధరించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ రవీంద్రారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు



అవగాహన కల్పిస్తున్న సిఐ శ్రీకాంత్ బాబు

చట్టాలపై అవగాహన

ప్రజాశక్తి- నాగులుప్పలపాడు

మండల పరిధిలోనిఅమ్మనబ్రోలు బాలికల గురుకుల పాఠశాలను ఒంగోలు రూరల్ సిఐ శ్రీకాంత్ బాబు బుధవారం సందర్శించారు. అనంతరం విద్యార్థినులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాటా ్లడుతూ ఫోక్సోచట్టం, ఇతర చట్టాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. మహిళల పట్ల జరిగే నేరాలను ఎలా ఉంటాయనే విషయాల గురించి వివరించారు, సైబర్ నేరగాళ్ల వలలో పడి చాలామంది ఆర్థికంగా నష్టపోతున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. రోడ్డుప్రమాదాల విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు కె. మాధవి, ఉపాధ్యాయులు, ఎస్ఐ బి. శ్రీకాంత్, మహిళా ఎఎస్ఎ వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - రేపల్లె

రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కారించాలని మున్సిపల్ కమిషనర్, చైర్మన్లకు రాయబార కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కమిషనర్ కె సాంబశివరావు, ఛైర్మన్ కట్ట మంగకు సిఐటి యు ఆధ్వర్యంలో బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణిలాల్ మాట్లాడారు. రాష్ట్రంలోని 123 మున్సిపాలి టీల్లో ఇంజనీరింగ్ విభాగాలైన వాటర్ సప్లై, స్ట్రీట్ లైటింగ్, టౌన్ ప్లానింగ్, ఫిట్టర్, మెకానిక్, డ్రైవర్, టర్న్ కాక్, ఫంచరింగ్ వెల్డర్,పెయింటర్, గార్డినర్, కంప్యూటర్ ఆపరేటర్, వెటర్నరీ, సెక్యూరిటీ గార్డ్స్, వాచ్ మెన్స్ తదితర విభాగాలకు చెందిన 13వేల మంది కార్మికులు 20 నుండి 25 ఏళ్లుగా ప్రజలకు ప్రభుత్వం తరపున సేవలు అందిస్తున్నారని తెలిపారు. వీరికి 2018 వరకు పారిశుద్ధ్య కార్మికులతో సమానంగా జీతాలు చెల్లించారని తెలిపారు. కానీ ప్రస్తుతం పారిశుధ్య కార్మికుల కంటే తక్కువ వేతనాలు చెల్లించటం వల్ల ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. జిఒ ఎంఎస్ నెంబర్ 36 ప్రకారం ఇంజనీరింగ్


కమిషనర్‌కు వినతి పత్రం ఇస్తున్న సిఐటియు నాయకులు

కార్మికులకు జీతాలు చెల్లించాలని కోరారు. కాంట్రాక్టు వర్కర్స్ రెగ్యులేషన్ అండ్ అబాలిషన్ యాక్టు-1970 ప్రకారం శాశ్వత స్వభావం కలిగి ప్రమాదకరమైన విధులు నిర్వహిస్తున్న మున్సిపల్ పారిశుద్ధ్య, ఇంజనీరింగ్ కార్మికుల ను పర్మినెంట్ చేయాలని కోరారు. ప్రమాదకరమైన పనులు నిర్వహిస్తున్న ఇంజనీరింగ్ కార్మికులకు రిస్క్ అల వెన్స్ చెల్లించాలని, పనిచేసేందుకు అవసరమైన పనిము ట్లు, కిట్లు సకాలంలో అందించాలని కోరారు. వాహనాల మరమ్మత్తుల భారాన్ని కార్మికులపై నెట్టివేసే ధోరణి మారాలని అన్నారు. డిపార్ట్మెంట్ ద్వారా వాహనాల మరమ్మతులు చేయించాలని అన్నారు. చట్టబద్ధమైన వారాంతపు, క్యాజువల్, జాతీయ సెలవులు అమలు చేయాలని అన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు ఇస్తున్న విధంగా 2జతల యూనిఫామ్, స్టిచ్చింగ్ చార్జి, చెప్పులు, సబ్బులు, నూనెలు, టవల్స్ ప్రతిఏటా ఇవ్వాలని కోరారు. ఇంజనీరింగ్ కార్మికులకు అదనపు పనులు కేటాయించిన ప్పుడు తప్పనిసరిగా టీఏ, డీఏలు చెల్లించాలని కోరారు. గత సమ్మెకాల ఒప్పందాల్లో భాగమైన రిటైర్మెంట్ బెనిఫిట్స్ పదేళ్లగా సర్వీస్ గల వారికి రూ.75వేలు, 10ఏళ్ల కంటే అదనంగా సర్వీస్ ఉన్నవారికి ఏడాదికి రూ.2వేలు అదనం గా ఇవ్వడం, ప్రమాద మృతులకు రూ.5లక్షల నుండి రూ.7లక్షలకు ఎక్స్ గ్రేషియో పెంపు, దహన సంస్కారాలకు ఆర్థిక సహాయం రూ.15వేల నుండి రూ.20వేలకు పెంపుకు సంబంధించిన జీఓలను వెంటనే జారీచేయాలని కోరారు. 17 రోజుల సమ్మెకాలం జీతం చెల్లించాలిని అన్నారు. కార్యక్రమంలో రేపల్లె మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల యూనియన్ అధ్యక్షులు డి ప్రభాకరరావు, కార్యదర్శి ఎన్ రవిబాబు, శివ, రవి, రాఘవేంద్రరావు, రమేష్, శ్రీనివాస్, యువరాజ్ పాల్గొన్నారు.

శిక్షణ కేంద్రం ప్రిన్సిపల్‌గా వెంకట్రావు

ప్రజాశక్తి - బాపట్ల


దేవరకొండ వెంకట్రావు

విస్తరణ, శిక్షణ కేంద్రం బాపట్ల ప్రిన్సిపల్‌గా దేవర కొండ వెంకటరావు బుధవా రం బాధ్యతలు చేపట్టారు. ఎపి గ్రామీణాభివృద్ధి సంస్థ, పంచాయతీరాజ్ పరిధిలోని బాపట్ల విస్తరణ శిక్షణ కేంద్రం ప్రిన్సిపాల్‌గా వచ్చిన వెంకట్రావు నెల్లూరు జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా 2022 ఆగస్టు నుండి ఇప్పటివరకు విధులు నిర్వర్తించి ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు బాపట్ల ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు తీసుకున్నారు. ఈ విస్తరణ శిక్షణ కేంద్రం కృష్ణ, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు జిల్లాల పంచాయతీరాజ్ సంస్థ ల ప్రజాప్రతినిధులు, ఉద్యోగులకు శిక్షణలు ఇచ్చే ప్రాంతీయ శిక్షణ కేంద్రంగా ఉంది. పంచాయతీరాజ్ సంస్థలను బలోపేతం చేసే దిశగా జరుగే శిక్షణ సత్ఫలితాలు ఇస్తూ గ్రామాల అభివృద్ధికి సహకరించేలా ఉన్నతాధికారుల సహకారం, సమన్వయంతో కృషి చేస్తానని తెలిపారు.


రైలు పట్టాలు పరిశీలిస్తున్న జిఎం అరుణ్ కుమార్

ప్రయాణికుల సౌకర్యం, భద్రతే లక్ష్యం

ప్రజాశక్తి - చీరాల

రైల్వే ప్రయాణికులకు సౌకర్యవంతమైన, భద్రతతోకూడిన ప్రయాణాన్ని అందించేందుకు రైల్వే పరంగా అన్ని చర్యలు చేపడుతున్నట్లు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా స్థానిక రైల్వే స్టేషన్‌ను విజయవాడ డిఆర్ఎం ఆనంద్ కుమార్ పటేల్‌తో కలిసి బుధవారం సందర్శించారు. రైల్వే స్టేషన్లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. రైల్వే స్టేషన్ సముదాయంలో నూతనంగా నిర్మించిన రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ పోస్ట్ కమాండర్ కార్యాలయాన్ని ప్రారంభిం చారు. స్టేషన్ సమీపంలోని రైల్వే క్రాసింగ్ పాయింట్ క్షుణంగా పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడు తూ గూడూరు, విజయవాడ సెక్షన్‌లో రక్షణ ఏర్పాట్లు, స్టేషన్లలో అభివృద్ధి పనుల ప్రగతి పరిశీలించా మని అన్నారు. విజయవాడ డివిజన్ అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. రైల్వే సిగ్నల్స్ విభాగాన్ని, రికార్డులను పరిశీలించి సూచనలు చేశారు.


ఎస్ఎల్ గుడిపాడు గిరిజనులకు న్యాయం చేయాలి

గిరిజనులకు న్యాయం చేయాలి

ప్రజాశక్తి - బల్లికురవ

35ఏళ్ల క్రితం ఇంటి నివేశన స్థలం పట్టాలు పొంది పక్క గృహాలు నిర్మించుకొని నివాసం ఉంటున్న 35గిరిజన కుటుంబాలను కాలనీని మొత్తాన్ని ఖాళీ చేయాలని బెదిరిస్తున్న ఎన్నారై సత్య నరేంద్ర కుమార్‌పై చర్యలు తీసుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కోరారు. గిరిజనుల కాలనీ పక్కనే ఉన్న కొంత భూమిని కొనుగోలు చేసిన ఎన్నారై కాలనీ కూడా తనదేనని చెప్పి కోర్టు ద్వారా డిక్రీ పొంది వెంటనే కాలనీని ఖాళీ చేయాలని కోర్టు ద్వారా నోటీసులు పంపించి బెదిరిస్తున్న విషయాన్ని తెలుసుకొని ప్రజాసంఘాల తరపున గిరిజన కాలనీని బుధవారం సందర్శించారు. గిరిజనులను బెదిరిస్తున్న ఎన్ఆర్ఐపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తప్పుడు సమాచారం ఇచ్చి డిక్రీ పొందిన ఎన్నారైపై వెంటనే చర్యలు తీసుకొని గిరిజనులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

తొలగింపు ఉత్తర్వులు వెనక్కి తీసుకోవాలి

ప్రజాశక్తి - చీరాల

పట్టణంలోని కస్తూరిభా గర్ల్స్ హైస్కూల్లో మధ్యాహ్నం భోజన వంట కార్మికురాలుగా విధులు నిర్వహిస్తున్న కాగితాల పుష్పలతను విధులు నుండి తొలగిస్తూ ఎంఈఓ జారీ చేసిన ఉత్తర్వులను వెంటనే ఉపసంహరించు కోవాలని ఎపి మధ్యాహ్న భోజన పథకం రాష్ట్ర కార్యదర్శి దయా రమాదేవి అన్నారు. గత 14ఏళ్లుగా పనిచేస్తున్న వంట కార్మికురాలిని అధికారులు తొలగించటంతో మన స్థాపానికి గురై ఆత్మహత్యాయత్నంకు పాల్పడి ఏరియా వైద్యశాల్లో చికిత్స పొందుతున్న ఆమెను సిఐటియు కార్యదర్శి ఎం వసంతరావుతో కలసి పరామర్శించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి రమాదేవి మాట్లాడుతూ 14ఏళ్లుగా కెజిఎం బాలికోన్నత పాఠశాల్లో పుష్పలత మిడ్ డే మీల్ వర్కర్స్ గా పనిచేస్తుందని అన్నారు. ఆమెపై ఎలాంటి రిమార్కు లేదన్నారు. అయితే ఈ నెల 7న ఎపి ఫుడ్ కమిషన్ చైర్మన్ సిహెచ్ ప్రతాపరెడ్డి పాఠశాల సంద ర్శించి మెనూ రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారని గుర్తు చేశారు. గత నెలలో చీరాల కోర్టు సీనియర్ సివిల్ జడ్జి


పుష్పలతను పరామర్శిస్తున్న రాష్ట్ర కార్యదర్శి రమాదేవి

ఎం సుధా సందర్శించి పిల్లలతో మాట్లాడి సంతృప్తి వ్యక్తం చేసారని అన్నారు. ఉన్నత అధికారులు కొద్దిరోజుల క్రితం భోజనంపై సంతృప్తి వ్యక్తం చేశారని అన్నారు. ఈ తరు ణంలో స్కూలు హెచ్ఎం, ఎంఈఓ కేవలం రాజకీయ కారణాలతో తొలగించడానికి ఉత్తర ఇవ్వడానికి ప్రయత్నిం చగా ఉద్వేగానికి గురైన పుష్పలత ఆత్మహత్యా ప్రయత్నం చేసిందని అన్నారు. వెంటనే తొలగింపు ఉత్తర్వులు ఉపసవించుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఉద్యమం ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు.


శాసనసభలో మాట్లాడుతున్న నరేంద్ర వర్మ

'అధ్యక్షా... నా పేరు నరేంద్రవర్మ'

ప్రజాశక్తి - బాపట్ల

అధ్యక్షా నా పేరు నరేంద్ర వర్మ, బాపట్ల నియోజక వర్గం. ఈరోజు (బుధవారం) జీరో అవర్‌లో మీరు నాకు టైం ఇచ్చినందుకు ముందుగా అధ్యక్షా అంటూ నేను గౌరవంగా పిలవడం అనేది చాలా సంతోషంగా ఉంది. ప్రజలకు ఇక్కడ దాకా తీసుకువచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకు శాసనసభ సాక్షిగా ధన్యవాదాలు తెలిపా రు. శాసనసభ సమావేశంలో తొలిసారిగా శాసన సభ్యు లు నరేంద్ర వర్మ మాట్లాడిన మాటలు ఇవి. నియోజక వర్గానికి సంబంధించిన ఆయన మాట్లాడుతూ ఎపి రాజ ధానికి అత్యంత దగ్గరలో సువిశాలమైన శాండీ (ఇసుక) సేఫ్టీ బీచ్ సూర్యలంక అన్నారు. దీనికి అనుసంధానంగా చీరాల ఓడరేవు ఉంది. బ్రిటిష్ కాలంలోనే రామదండు రోడ్డు అనే పేరుతో 80 అడుగుల రహదారిని వదిలారు. బాపట్ల-చీరాలను అనుసంధానం చేసే విధంగా ఈపురు పాలెం స్ట్రైట్ కట్‌పై వంతెన నిర్మిస్తే రెండు ప్రాంతాలను కలిపితే ఈ ప్రాంతంలో పర్యాటక రంగం అభివృద్ధికి నాలుగైదు నక్షత్రాల హొటళ్లు వస్తున్నాయని అన్నారు. హైదరాబాద్ నార్కెట్‌పల్లి ద్వారా పిడుగురాళ్ల - వాడరేవు రహదారి నిర్మాణం జరిగితే పర్చూరు మార్గం ద్వారా నాలుగు గంటల్లో హైదరాబాద్ నుండి పర్యాటకులు ఈ ప్రాంతానికి చేరుకోవచ్చని తెలిపారు.

ఆటల పట్ల ఆసక్తి అవసరం

ప్రజాశక్తి - బాపట్ల


మాట్లాడుతున్న కరుణసాగర్

అక్షరాల పట్ల ఉన్న ఆసక్తి ఆటల పట్ల కలిగి ఉండాలని ఆచార్య ఎన్జి రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయ డీన్ జి కరుణ సాగర్ అన్నారు. స్థానిక వ్యవసా య కళాశాలలో 17 నుండి 20 వరకు జరిగిన 2వ దశ ఆచార్య ఎన్జి రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయ అంతర కళాశాలల క్రీడల పోటీల ముగింపు సభలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు దేహ దారుఢ్యాన్ని పెంచుకోవా లని అన్నారు. మానసిక శక్తిని పెంపొందిస్తున్నారు. ఆ శక్తే వారిని ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దుతుందని అన్నారు. ఐటిసి సీనియర్ మేనేజర్ వివిఆర్ దీక్షిత్ మాట్లాడుతూ క్రీడల ద్వారా స్నేహ పూర్వక వాతావర ణం లభిస్తుందన్నారు. ఫిజికల్ ఎడ్యు కేషన్ యూనివర్సిటీ హెడ్ డాక్టర్ ఆర్ రవి కాంత్‌రెడ్డి విద్యార్థుల క్రమశిక్ష ణతో మాత్రమే పోటీలు సమర్థవం తంగా నిర్వహించగలిగామని అన్నారు. సభ కు అసోసియేట్ డీన్ డాక్టర్ పి ప్రసూనారాణి అధ్యక్షత వహించారు. విజేతలకు బహుమతి ప్రధానోత్సవం నిర్వ హించారు. కార్యక్రమంలో జి వినయ్ కుమార్, డివి సాయి రాం కుమార్, వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల అసోసి యేట్ డీన్ డిడి స్మిత్, కాలేజ్ ఆఫ్ ఫుడ్ సైన్స్ అసోసియేట్ డీన్ ఎం సర్దార్ బేగ్, శ్రీ రేఖ పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - చీరాల

స్థానిక విఠల్ నగర్లోని చైతన్య మనోవికాస కేంద్రంలో ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు బుధవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. తెనాలి న్యాయమూర్తి, కలెక్టర్ వెంకట మురళి, డిసిహెచ్ ఆదేశాల మేరకు వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు మనోవికాస కేంద్రం డైరెక్టర్ వెంకన్న బాబు తెలిపారు. డాక్టర్ ఎన్ నివేదిత, డాక్టర్ జి లాస్య యాదవ్, సిహెచ్ రవి కుమారి, సోషల్ వర్కర్ వివి సుబ్బలక్ష్మి పాల్గొన్నారు.

సరైన ప్రణాళికతోనే లక్ష్యసాధన : ఎస్‌పి

ప్రజాశక్తి- చీరాల

ఎంచుకున్న లక్ష్యాల సాధనకు సరైన ప్రణాళికతో ముందుకు సాగాలని ఎస్పీ తుషార్ డూడి విద్యార్థులకు సూచించారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా పోలీస్ సిబ్బందికి, వివిధ కళాశాలు, పాఠశాలల విద్యర్థినీ, విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలకు ఆయన నగదు బహుమతులు, ధృవపత్రాలు అందచేశారు. వేమూరు మండలం పెరవలిలోని సిబిఆర్ జూనియర్ కళాశాల విద్యార్థిని బండారు ధను శ్రీ ప్రథమ బహుమతి, చీరాల కొత్తపేటలోని బిఆర్‌కె హైస్కూల్ విద్యార్థి ఎన్ లక్ష్మి సాయి రాహుల్ ద్వితీయ బహుమతి, మార్టూరులోని శ్రీ శ్రీనివాస హైస్కూల్ విద్యార్థిని పి సాయి కీర్తి తృతీయ బహుమతి సాధించారు. విజేతలకు నగదు బహుకరించారు. ఐటీ కోర్ విభాగంలో మహిళా కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న ఐ కీర్తి ప్రథమ బహుమతి, వేమూరు పోలీస్


విజేతలను అభినందిస్తున్న ఎస్పీ తుషార్ డూడి

స్టేషన్లో మహిళా కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న సిహెచ్ గాస్పెల్ జ్యోతి, ద్వితీయ బహుమతిని కారంచేడు పోలీస్ స్టేషన్లో మహిళా కానిస్టేబుల్ ఎం నాగతులసి తృతీయ బహుమతి సాధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్ 21 నుండి 31 వరకు 'పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు' నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో వెల్ఫేయిర్ ఆర్ ఐ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

24న నమూనా ప్రశ్నాపత్రం విడుదల

ప్రజాశక్తి - భట్టిప్రోలు

జాతీయ ప్రతిభా అన్వేషణ నమూనా పరీక్షను నవంబర్ 24న ఆంధ్రప్రదేశ్ సోషల్ స్టడీస్ టీచర్ ఫోరం తరపున విజయనగరంలో జరుగుతున్న రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులచే నమూనా ప్రశ్న పత్రం, కీ విడుదల చేయనున్నట్లు అసోసియేట్ రాష్టర అధ్యక్షులు గుర్రం మురళీ మోహన్ తెలిపారు. అవకాశాన్ని విద్యార్థిని, విద్యార్థులు ఉపయోగించుకోవాలని తెలిపారు.

25న విచారణకు వర్మ హాజరవ్వాల్సిందే..

వాట్సప్ ద్వారా నోటీసులు పంపిన సిఐ శ్రీకాంత్

ప్రజాశక్తి-ఒంగోలు క్రైం



సిఐ శ్రీకాంత్

సోషల్ మీడియా కేసులో నిందితుడిగా ఉన్న ప్రముఖ సినీ దర్శకుడు రాంగోపాల్‌వర్మ ఈ నెల 25న స్వయంగా విచారణకు హాజరు కావాలని వాట్సప్ ద్వారా నోటీసులు పంపినట్లు ఒంగోలు రూరల్ సిఐ శ్రీకాంత్‌బాబు బుధవారం తెలిపారు. ఈ నెల 10న మద్దిపాడు పోలీస్‌స్టేషన్లో రామ్‌గోపాల్‌వర్మపై సోషల్ మీడియా కేసు నమోదయిందన్నారు. ఆ కేసులో భాగంగా ఈ నెల 19వ తేదీన విచారణకు హాజరు కావాల్సి ఉండగా వర్మ తరపు లాయర్ వారం రోజులు గడువు కావాలని కోరినట్లు చెప్పారు. ఈ నెల 25న ఒంగోలులోని తన కార్యాలయంలో వ్యక్తిగతంగా విచారణకు హాజరుకావాలని వాట్సప్ ద్వారా నోటీసులు పంపినట్లు సిఐ తెలియజేశారు.

ఖాతాదారులకు మెరుగైన సేవలు

ఇండియన్ బ్యాంకు ఫీల్డ్ జనరల్ మేనేజర్ రాజేశ్వరరెడ్డి

ప్రజాశక్తి-మార్కాపురం



బ్యాంకు బ్రాంచిని ప్రారంభిస్తున్న రాజేశ్వరరెడ్డి

ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా ఇండియన్ బ్యాంకు పనిచేస్తుందని ఇండియన్ బ్యాంకు (హైదరాబాద్) ఫీల్డ్ జనరల్ మేనేజర్ జి.రాజేశ్వరరెడ్డి పేర్కొన్నారు. అమరావతి జోన్ పరిధిలో 'ఇండియన్ బ్యాంక్' 16వ బ్రాంచిగా స్థానిక జవహర్‌నగర్ కాలనీలో పుత్తూరు శల్య వైద్యశాల మార్గంలో బట్టగిరి స్వామిరెడ్డి భవన్‌లో నెలకొల్పిన నూతన శాఖను రాజేశ్వరరెడ్డి బుధవారం ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో రాజేశ్వరరెడ్డి మాట్లాడుతూ ఎఫ్ఐఎం వివిధ ఉత్పత్తుల రిటైల్, ఎంఎస్ఎంఇ అభివృద్ధికి ఇండియన్ బ్యాంక్ అందించిన సేవలను వివరించారు. వినూత్న సేవా నమూనాల ద్వారా కస్టమర్ల అంచనాలను అందుకోవడానికి ఇండియన్ బ్యాంకు పనిచేస్తుందన్నారు. ఇండియన్ బ్యాంక్ అత్యుత్తమ ఉత్పత్తులు అందించే ఔత్సాహికులకు సహకరిస్తుందన్నారు. ఇండియన్ బ్యాంకు జోనల్ మేనేజర్ డిఎస్ మూర్తి మాట్లాడారు. 118 సంవత్సరాల బ్యాంక్ వారసత్వాన్ని వివరించారు. ఖాతాదారులకు ఎలాంటి సేవలందిస్తుందో అవగాహన కల్పించారు. మార్కాపురంలో నూతన శాఖను ప్రారంభించినందుకు ఇండియన్ బ్యాంకు యాజమాన్యానికి డాక్టర్ నర్సింహారెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ శాఖ త్వరితగతిన అభివృద్ధి చెందాలని, ఇక్కడి ప్రజలు, వ్యాపారులు, వ్యాపారవేత్తలు, పారిశ్రామికవేత్తలు సహకరించాలని స్థానిక ఇండియన్ బ్యాంకు మేనేజర్ జయరామిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం శాఖా గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు బుధవారంతో ఘనంగా ముగిశాయి. ముగింపు వేడుకల్లో భాగంగా నిర్వహించిన కార్యక్రమానికి సీనియర్ జర్నలిస్టు ఓ.ఎ.మల్లిక్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా మున్సిపల్ కమిషనర్ డివిఎస్ నారాయణరావు మాట్లాడారు. గ్రంథాలయ అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. విశ్రాంత ఉప సంచాలకులు అన్నపురెడ్డి వీరారెడ్డి, కొల్లి విజయలక్ష్మి, ఆర్ సాంబశివరాజు, ఉపాధ్యాయులు, లావణ్య తదితరులు పాల్గొనగా కార్యక్రమాన్ని గ్రంథపాలకుడు గాయం వెంకట శివారెడ్డి నిర్వహించారు. అనంతరం ఇటీవల నిర్వహించిన వివిధ రకాల పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

పెద్దదోర్నాల: పెద్దదోర్నాలలోని శాఖా గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా బుధవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. పుస్తక పఠనం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సావిత్రి, అధ్యాపకులు డాక్టర్ కె విజయబాబు, జయసింహ, రమేష్‌బాబు, గ్రంథపాలకుడు డివి సుబ్బారెడ్డితో పాటు సర్పంచ్ చిత్తూరి హరిక, ఎప్పై మహేష్, పంచాయితీ కార్యదర్శి ఎస్ శివ కోటేశ్వరరావు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నారాయణరెడ్డి, ఎస్‌బిఐ మేనేజర్ సురేష్, యూనియన్ బ్యాంక్ మేనేజర్ బాలకృష్ణ, ఉపాధ్యాయురాలు తులసిబాయ్ పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

మార్కాపురం డిఎస్‌పి నాగరాజు

ప్రజాశక్తి-మార్కాపురం



మాట్లాడుతున్న డిఎస్‌పి నాగరాజు

మాదక ద్రవ్యాలు, సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని మార్కా పురం డిఎస్‌పి యు.నాగరాజు సూచించారు. బుధవారం స్థానిక ఏ1 గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాలలో 'సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాల'పై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ఆ కళాశాల చైర్మన్ డాక్టర్ మీర్జా షమీర్ అలీబేగ్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న డిఎస్‌పి నాగరాజు మాట్లాడారు. మహిళలు, చిన్నారులపై జరుగుతున్న ఘోరాలకు మాదక ద్రవ్యాలు ఓ కారణమన్నారు. విద్యార్థులు ఈ అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఉందన్నారు. సదస్సుల్లో మార్కాపురం సిఐ పి.సుబ్బారావు, రూరల్ ఎస్ఐ అంకమ్మరావు, ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ శ్రీధర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-మార్కాపురం

ఏ దిక్కూ లేని వృద్ధులు చలికాలంలో చలితో ఇబ్బంది పడకూడదనే లక్ష్యంతో మార్కాపురం పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త మొగిలి మల్లికార్జున దుప్పట్ల పంపిణీకి శ్రీకారం చుట్టారు. పట్టణంలోని 100 మందికి పైగా వృద్ధులను గుర్తించి.. దుప్పట్లు అందించారు. కార్యక్రమంలో బొంతల కృష్ణ, మిరియాల వాసుప్రియ, గోనుగుంట్ల శ్రీధర్, రామకృష్ణ, గురుమూర్తి, కనకయ్య పాల్గొన్నారు.



మాజీ సిఎం జగన్‌తో 'వెన్నా'

జగన్‌ను కలిసిన 'వెన్నా'

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని తాడేపల్లిలోని వైసిపి కార్యాలయంలో యర్రగొండపాలెం శాసన సభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పెద్దదోర్నాల మండలం సోషల్ మీడియా కన్వీనర్ వెన్నా బ్రహ్మానందరెడ్డి బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాజీ సీఎం జగన్‌ను పుష్పగుచ్ఛం అందజేశారు.

పంటల పరిశీలన

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

మండలంలోని పెద్ద బొమ్మలాపురం, చిన్నగుడిపాడు గ్రామాలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి డి.జవహర్ లాల్‌నాయక్ ఆధ్వర్యంలో శనగ, మిరప, మినుము, జొన్న పంటలను పరిశీలించారు. కార్యక్రమంలో ఏఈవో చైతన్య కుమార్, విహెచ్ఏ నీలా నాయక్, వీఏఏ హరిజన నాయక్, రైతులు పాల్గొన్నారు.

జలజీవన్ మిషన్‌పై ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి ప్రశ్న

ప్రజాశక్తి - గిద్దలూరు



ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

గిద్దలూరు నియోజక వర్గంలో నాటి టిడిపి ప్రభుత్వ హయాంలో ప్రజలకు మంచినీటిని అందించేదుకు చర్యలు చేపట్టగా గత వైసిపి ప్రభుత్వం కారణంగా గ్రామాలలోని ప్రజలకు మంచి నీరు అందించలేకపోయారని ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి అసెంబ్లీ సమావేశంలో సమస్యను లేవనెత్తారు. అయితే ప్రస్తుత కూటమి ప్రభుత్వం జలజీవన్ మిషన్ ద్వారా గ్రామాలకు ఏ విధంగా తాగు నీటిని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నారో తెలపాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను ఆయన అసెంబ్లీ లో కోరారు.

'ఉయ్యాల' పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

దత్తత అవగాహన మాసోత్సవాల సందర్భంగా మహిళాశిశు సంక్షేమ శాఖ వారు జిల్లా కలెక్టర్ వెంకట మురళి ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో దత్తత అవగాహన మాసోత్సవం లో భాగంగా ఉయ్యాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. పిల్లలను చెత్తబుట్టలలో, జనసంచారం లేని ప్రాంతాలలో వదిలి వేయకుండా ఆయా ప్రాంతాలలో ఏర్పాటు చేయబడే ఉయ్యాలలో ఉంచినట్లయితే.. అలాంటి పిల్లలను ప్రభుత్వం నిర్వహిస్తున్న శిశు గృహాల్లో ఆశ్రయం కల్పించి చట్టబద్ధంగా దత్తత ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ నవంబర్ నెలను దత్తత మాసోత్సవాల నెలగా ప్రకటించడం జరిగిందని చెప్పారు.

ఐదు నుంచి పదెకరాలకు పెంచాలి

- ఇ.బి.సి. సర్టిఫికెట్ల జారీలో నిబంధన సవరించాలి
- అసెంబ్లీలో మార్కాపురం ఎమ్మెల్యే 'కందుల'



ప్రజాశక్తి-మార్కాపురం

అత్యంత వెనుకబడిన మార్కాపురం తదితర ప్రాంతాల్లో ఇ.బి.సి. సర్టిఫికెట్ల జారీలో రైతుల భూముల గరిష్ట పరిమితి ఐదు ఎకరాల నుంచి పది ఎకరాలకు పెంచాలని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి విజ్ఞప్తి చేశారు. బుధవారం నాటి అసెంబ్లీ సమావేశంలో మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి మాట్లాడారు. రైతు కుటుంబాలకు చెందిన విద్యార్థుల అంశంపై ప్రభుత్వానికి ఈ మేరకు సూచన చేశారు. రాష్ట్రంలో మార్కాపురం ప్రాంతం అత్యంత వెనుకబడిన ప్రాంతమని చెప్పారు. వెనుకబడిన ప్రాంతాల్లో రైతు కుటుంబాల్లోని విద్యార్థులకు రెవెన్యూ విభాగం జారీ చేసే ఇ.బి.సి. సర్టిఫికెట్లలో ఆంధ్రప్రదేశ్ అంతటా ఐదు ఎకరాలకు పరిమితి చేయడంతో వెనుకబడిన ప్రాంతాల రైతు కుటుంబాల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మార్కాపురం ప్రాంతంలో రైతులకు ప్రతి ఎకరాకు సంవత్సరానికి రూ.10 వేలు మాత్రమే ఆదాయం వస్తుందన్నారు. కృష్ణా డెల్టా, గోదావరి జిల్లాలలో ప్రతి ఎకరాకు సంవత్సరానికి రూ.లక్ష ఆదాయం వస్తుందని తెలిపారు. అన్ని ప్రాంతాలకు ఒకే నిబంధన కావడంతో వెనుకబడిన ప్రాంతాల విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని వాపోయారు. తక్షణమే ప్రభుత్వం ఆలోచన చేయాలని, ఇ.బి.సి. సర్టిఫికెట్ల జారీలో రైతుల గరిష్ట పరిమితిని రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాల్లో పది ఎకరాలకు పెంచాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో ఈ విషయంపై మాట్లాడాలని, ఇది అమలులోకి వస్తే రాష్ట్రంలో వెనకబడిన ప్రాంతాల విద్యార్థులకు లబ్ధి చేకూరుతుందని కందుల నారాయణరెడ్డి అభిప్రాయపడ్డారు.

రాష్ట్ర గిరిజన కోఆపరేటివ్ కార్పొరేషన్

డైరెక్టర్లుగా ఇద్దరికి అవకాశం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం



అంజయ్య సేవ్యానాయక్

రాష్ట్ర గిరిజన కోఆపరేటివ్ కార్పొరేషన్ డైరెక్టర్లుగా యర్రగొండపాలెంనకు చెందిన ఇద్దరు టిడిపి నాయకులకు అవకాశం దక్కింది. యర్రగొండపాలెం మండలంలోని వెంకటాద్రిపాలెం గ్రామానికి చెందిన చెవుల అంజయ్య (ఎస్టీ చెంచు)కు రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్‌గా అవకాశం దక్కింది. పుల్లలచెరువు మండలంలోని మురికిమళ్లకు చెందిన కె సేవ్యా నాయక్ (ఎస్టీ సుగాలి)కు కూడా డైరెక్టర్‌గా అవకాశం దక్కింది. వీరిద్దరూ టిడిపిలో ఎస్టీ విభాగంలో చురుకైన నాయకులుగా వ్యవహరిస్తూ మంచి గుర్తింపు పొందారు. జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సైతం టిడిపి గెలుపు కోసం అహర్నిశలు శ్రమించారు. వారి సేవలు గుర్తించిన పార్టీ ఒకే నియోజకవర్గంలోని ఇద్దరు వ్యక్తులకు కార్పొరేషన్ డైరెక్టర్లుగా అవకాశం కల్పించింది. ఈ సందర్భంగా తమకు కార్పొరేషన్ డైరెక్టర్లుగా అవకాశం కల్పించిన టిడిపి నియోజకవర్గ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్‌బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

గోల్డెన్ గ్రానైట్స్‌పై కేసు కొట్టివేత

ప్రజాశక్తి-చీమకుర్తి

గోల్డెన్ గ్రానైట్స్ పై దాఖలైన సివిల్ కేస్ కొట్టివేస్తూ ఒంగోలు సివిల్ కోర్టు తీర్పు వెలువడించింది. అందిన వివరాల ప్రకారం.. గోల్డెన్ గ్రానైట్స్ వారు 2006 నుండి అన్యాయంగా స్థలాన్ని ఆక్రమించుకొని ఎన్వోసీ పొంది మైనింగ్ చేస్తున్నారని బిఏఎస్ గ్రానైట్స్ మరియు డి.సురేష్‌బాబు ఒంగోలు సివిల్ కోర్టులో కేసు దాఖలు చేశారు. సివిల్ కోర్టు వారు వివరంగా పరిశీలన చేసిన తర్వాత బి ఏ ఎస్ గ్రానైట్స్ మరియు డి.సురేష్‌బాబు ఈ కేసు దాఖలా చేయడానికి హక్కు లేదని, వారి విక్రయ దస్తావేజు వ్యాల్యూ లేదని, కేసు గోల్డెన్ గ్రానైట్స్ వారి తరపున కొట్టివేశారు. కేసు గోల్డెన్ గ్రానైట్స్ వారికి అనుకూలంగా ఈ నెల 14వ తేదీన తీర్పును అడిషనల్ సివిల్ జడ్జ్ ఎస్ హేమలత వెలువరించారు.

కార్తీక వన భోజనాలు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్



కార్తీక సమారాధనలో పాల్గొన్న నాయీబ్రాహ్మణులు

ఒంగోలు పట్టణ క్షౌరశాలల సంఘం వారి ఆధ్వర్యంలో మంగళవారం ఒంగోలుకు అతి సమీపంలోని యరజర్ల గ్రామం సమీపంలో గల విఆర్ఎస్ఆర్ గ్రీన్ సిటీలో నాయి బ్రాహ్మణ కార్తీకవన సమారాధన, భోజనాల కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంటు పరిధిలోని నాయి బ్రాహ్మణ సోదరులు సుమారుగా 1100 నుండి 1500 మందికి పైగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమంలో ఒంగోలు పట్టణ క్షౌరశాల సంఘం నూతన కమిటీ అధ్యక్షులు కొణిజేటి రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి ఏల్చూరి వెంకటేశ్వర్లు, కోశాధికారి భూసరపల్లి శ్రీనివాసులు, గౌరవ అధ్యక్షులు అజయ్, ప్రకాశంజిల్లా నాయీ బ్రాహ్మణ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మధుబాబు, ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు వల్లూరి కోటేశ్వరరావు, రాష్ట్ర అధ్యక్షులు ఉప్పుటూరి బాలగురుస్వామి, విఆర్ఎస్ఆర్ గ్రూప్స్ అధినేత వల్లూరి వెంకటరామయ్య, ఒంగోలు ప్యాకింగ్ ఇండస్ట్రీస్ అధినేత గోనుగుంట శేషారావు, నాయి బ్రాహ్మణ వివాహ పరిచయ వేదిక రాష్ట్ర నాయకులు నాదెండ్ల రాఘవ పాల్గొన్నారు.

జాబ్‌మేళాలో ఉద్యోగాలకు ఎంపిక

ప్రజాశక్తి - పర్చూరు

రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ఎస్‌కెపిఆర్ డిగ్రీ కళాశాల నందు బుధవారం జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళాకు అమర రాజా బ్యాటరీస్, హెటీరో లాబ్స్ లిమిటెడ్, టాటా కాపిటల్, ఎస్బిఐ క్రెడిట్ కార్డ్స్ కంపెనీ ప్రతినిధులు హాజరై ఎంపికలు నిర్వహించారు. ఇంటర్వ్యూలకు 48 మంది హాజరుకాగా వారిలో 23మంది వివిధ కంపెనీలకు ఉద్యోగులుగా ఎంపికైనట్లు నైపుణ్యాభివృద్ధి అధికారి పి ప్రణయ్ తెలిపారు. కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ ఓ నరసింహం మాట్లాడుతూ నైపుణ్యాభివృద్ధి సంస్థ నిర్వహించే జాబ్ మేళాలను, శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. కళాశాల ప్రిన్సిపాల్ నాగార్జున మాట్లాడుతూ ఇటువంటి జాబ్ మేళాలను యువత సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్లేసెమెంట్ ఆఫీసర్ బి శ్రీనివాస్, స్కిల్ హబ్ కో ఆర్డినేటర్ పి వినోద్ కుమార్, జెసిఓ కళ్యాణి పాల్గొన్నారు.

24న సంతాన సాఫల్య వైద్యశిబిరం

ప్రజాశక్తి - చీరాల

స్థానిక రోటరీ సామజిక భవనం నందు ఉచిత సంతాన సాఫల్య శిబిరం 24న నిర్వహిస్తున్నట్లు రోటరీ ప్రతినిధి పోలుదాసు రామకృష్ణ తెలిపారు. ఉదయం గం.10-00 ల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన డాక్టర్ పివి నిఖిత వైద్య పరీక్షలు చేస్తారని తెలిపారు. సంతాన లేమి నుండి మాతృత్వం దిశగా అడుగులు వేయాలని సూచించారు. డాక్టర్ అపాయింట్మెంట్ కోసం 81050 76638 నంబర్‌లో సంప్రదించాలని తెలిపారు. చీరాల పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని చందలూరి బాల వెంకటేశ్వరరావు, నక్కల సురేష్, పోలుదాసు రామకృష్ణ కోరారు.

మహా ధర్నాను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

కేంద్రంలోని బీజేపీ రాజ్యాంగ సూత్రాలకు భిన్నంగా ప్రాథమిక హక్కులు, పౌరుల స్వేచ్ఛా, స్వాతంత్రాలకు, ఫెడరల్ స్ఫూర్తి, లౌకికతత్వానికి హాని కలిగించే విధంగా వ్యవహరిస్తుందని ఎఐటియుసి అధ్యక్షులు బండారు శ్రీనివా సరావు, సిఐటియు కార్యదర్శి జి సుధాకర్ ఆరోపించారు. స్థానిక ఎఐటియుసి కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీజేపీ అనుసరిస్తున్న కార్మిక, కర్షక విధానాలను నిరసిస్తూ ఈనెల 26న కలెక్టర్ కార్యాలయం వద్ద జరగనున్న మహా ధర్నాలో పెద్ద ఎత్తున పాల్గొ నాలని కోరారు. స్వామినాథన్ రైతు కమీషన్ సిఫార్సు చేసిన విధంగా సమగ్ర పంటల ఉత్పత్తి వ్యయానికి 50శాతం కలిపి చట్టబద్ధ ఎమ్ఎస్పి ప్రకటించాలని కోరారు. రైతులు, వ్యవసాయ కార్మికులకు నెలకు రూ. 10వేలు పెన్షన్ సౌక ర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో చేనేత కార్మిక సంఘాల నాయకులు గొట్టుముక్కల బాలాజీ, మురు గుడు సత్యనారాయణ, రామకోటేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

ప్రజాశక్తి - మార్టూరు

మండలంలో కొలలపూడి జెడ్‌పి హై స్కూల్లోని విద్యార్థులకు ప్రకృతి వ్యవసాయ పద్ధతులు, ఉపయోగాలు బుధవారం వివరించారు. భవిష్యత్తులో రసాయన వ్యవసాయ పద్ధతుల వలన వచ్చే ఆరోగ్య, వాతావరణ సమస్యల నుండి భూమిని కాపాడుకునేందుకు ప్రకృతి వ్యవసాయం అవసరమని చెప్పారు. కార్యక్రమంలో ఎంటిఎల్ రాజశేఖర్, హెల్త్ అండ్ న్యూట్రిషన్ శశికళ, వేల్యూ చైన్ చంద్రశేఖర్, ఐబి తులసి, ఎంటి శివశంకర్, యూనిట్ ఇంచార్జ్ రహీమున్, ఐసిఆర్‌పి నగరత్నం, శ్రీనివాసరావు, రాజేశ్వరి, మోడల్ మేకర్ సాంబశివరావు, సిడిఐ వెంకటస్వామి, వీడియో ప్రొడ్యూసర్ దుర్గప్రసాద్ పాల్గొన్నారు.౦

అభ్యంతరాల స్వీకరణ

ప్రజాశక్తి - రేపల్లె

పట్టణంలో రోడ్ల వెడల్పు తక్కువగా ఉండి జనసాంద్రత, నిర్మాణాల సాంద్రత ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో సంబంధిత భవన యజమానులు భవన నిర్మాణాలు సులభంగా పొందేందుకు వీలుగా సంబంధిత ప్రాంతాలకు సర్క్యులేషన్ పాట్రన్స్ తయారు చేసి సంబంధిత అథారిటీ ఆమోదం పొందేందుకు అభ్యంతరాలు ప్రజల నుండి స్వీకరిస్తున్నట్లు కమిషనర్ కె సాంబశివరావు తెలిపారు. ఈనెల 26లోగా పనివేళల్లో సాయంత్రం ఐదు గంటల్లోపు రాతపూర్వకంగా తెలియజేయాలని కోరారు.

గ్రంథాలయాలు విజ్ఞాన కేంద్రాలు

ప్రజాశక్తి - చీరాల

ఈనెల 14 నుండి 20 వరకు నిర్వహించిన గ్రంథాలయ వారోత్సవాలు బుధవారంతో ముగిసాయి. ఈ సందర్భంగా డిజిటల్ గ్రంథాలయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సామూహిక స్వీయ పఠనం నిర్వహించారు. రిటైర్డ ప్రిన్సిపల్ బత్తుల బ్రహ్మారెడ్డి అధ్యాక్షతన రిటైర్డ్ ప్రిన్సిపల్ డాక్టర్ సత్రం మల్లేశ్వర్ సెల్ ఫోను వద్దు, పుస్తకం ముద్దని వివరించారు. వివేకానంద సేవాసమితి అధ్యక్షులు ఎస్ సుబ్బరామయ్య గ్రంథాలయాలు దేవాలయాలని అన్నారు. మునీరుల్లీసాఖాన్ మాట్లాడుతు గ్రంథాలను చదవడం ఎంతో క్రమ శిక్షణ అలవడుతుందని అన్నారు. చుండూరి కృష్ణమూర్తి నేతాజీ సేవాసమితి అధ్యక్షులు మాట్లాడుతు చిన్న వయస్సు నుండే గ్రంథాలయాలు ఉపయోగించుకోవాలని అన్నారు. మహిళా మండలి సభ్యులు రూపాదేవి, చంద్రమౌళి, కిషోర్ పాల్గొన్నారు. గత వారం రోజులుగా నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కృష్ణమూర్తి, మునిరుల్లా ఖాన్, గ్రంథపాలుకురాలు ధనమ్మ పాల్గొన్నారు.

రేపల్లె : మండలంలోని నల్లూరుపాలెంలోని గ్రంథాలయంలో ఈనెల 14 నుండి నిర్వహించిన గ్రంథాలయ వారోత్సవాలు బుధవారంతో ముగిశాయి. గ్రంథాలయ అధికారి శివకృష్ణ పర్యవేక్షణలో వారం రోజులుగా నిర్వహించిన వివిధ రకాల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఏ గ్రంథాలయంలో లేని విధంగా ప్రతిరోజు గ్రంథాల యానికి వచ్చి చదువుకుంటున్న విద్యార్థులకు స్కాలర్ షిప్పులు గ్రంథాలయ అధికారి పి శివకృష్ణ ఇస్తున్నారని అభినందించారు. హెచ్ఎం స్వర్ణలత, జె మాణిక్యరావు, డి కోటేశ్వరరావు, ఇమ్మానియేల్ పాల్గొన్నారు.

కొల్లూరు : గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎంపిపి డాక్టర్ కనగాల మధుసూదన్ ప్రసాద్ హాజరై మాట్లాడారు. జడ్పిటిసి చొప్పర సుబ్బారావు మాట్లాడుతూ ప్రతిరోజు విద్యార్థులు గ్రంథాలయాలకు వచ్చి జాతీయ, అంతర్జాతీయ అంశాలతో పాటు స్థానిక వార్తలను తెలుసుకోవచ్చని అన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ధూళిపూడి గోపాల కృష్ణమూర్తి, కె డేవిడ్, కుర్ర సత్యనారాయణ, గ్రంథాలయ పాఠకులు, విద్యార్థులు, గ్రంథాలయ అధికారి వై రాంబాబు పాల్గొన్నారు.

సంతమాగులూరు : గ్రంథాలయాల్లో పుస్తక పఠనం ద్వారా విద్యార్థులు తమ విజ్ఞానాన్ని పెంపొందించు



ప్రశంస పత్రాలు అందిస్తున్న కమిషనర్ రఘునాథ్ రెడ్డి

కోవాలని ఎంపిపి ఎనుబర్ల యలమంద తెలిపారు. స్థానిక గ్రంథాలయం నందు బుధవారం జరిగిన 57వ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రంథ పాలకుడు బాదం విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ డిజిటల్ గ్రంథాలయాల వల్ల ఉపయోగాలు, చదవడం మాకిష్టం ప్రయోజనాలు వివరించారు. గత వారం రోజులుగా నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కార్తికేయ విద్యా సంస్థల అధినేత పివై శివారెడ్డి, బీసీ హాస్టల్ వార్డెన్ ఎలగాల చెన్నకేశవులు, బండి ఓబులురెడ్డి పాల్గొన్నారు.

బాపట్ల : విద్యార్థులు చిన్నతనం నుండి గ్రంథాలయాల్లో పుస్తక పఠనం అలవర్చుకోవాలని కమిషనర్ రఘునాథరెడ్డి అన్నారు. గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. గ్రంథాలయ అధికారి అంగలకుదురు శివాజీ గణేషన్ అధ్యక్షత వహించారు. కమిషనర్ మాట్లాడుతూ నేటి యువత స్మార్ట్ ఫోన్లకు బానిసలౌతున్నారని అన్నారు. వారోత్సవాల్లో విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో వివి స్కూల్ హెచ్ఎం సత్యవతి, ఫోరం ఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి పిసి సాయి బాబు, వంకాయలపాటి హరిబాబు, సిహెచ్ భవాని దేవి, జివి, ఎ మల్లికార్జునరావు పాల్గొన్నారు.

నిజాంపట్నం : స్థానిక గ్రంథాలయంలో విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ నిర్వహకులు ఎన్ విజయలక్ష్మి మాట్లాడారు. గ్రంథాలయం నందు 14నుండి 20వరకు నిర్వహించిన గ్రంథాలయ వారోత్సవాలు బుధవారంతో ముగిశాయి. రెడ్ క్రాస్ సెక్రటరీ కె గౌరీ శంకర్ విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు గ్రంథాలయాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ పిఈటి, వికాస్ స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ కమిషన్లకు చైర్మన్లను నియమించాలి

ప్రజాశక్తి - మేదరమెట్ల

ఎస్సీ, ఎస్టీ కమిషన్లకు జ్యూడిషియల్ పవర్ కల్పించి, చైర్మన్లను నియమించాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రం డిమాండ్ చేశారు. కొరిశపాడు వచ్చిన ఆయన స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్ద మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 5 నెలలైనా నేటికీ ఎస్సీ, ఎస్టీ కమిషన్లకు చైర్మన్లను నియమించ లేదన్నారు. కూటమి ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీలపై దాడులు జరిగిన కేసులు నమోదు చెయ్యడం లేదన్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో కేసులు కట్టిన డీఎస్పీలు స్థానిక ఎమ్మెల్యేల కనుసన్నల్లో కేసులను ఫాల్స్ గా రిఫర్ చేస్తున్నారని అన్నారు. కొన్నిచోట్ల రాజీ కోసం కౌంటర్ కేసుల్ని ప్రోత్సహిస్తున్నారని అన్నారు. కూటమి నాయకులపై గడచిన ఐదేళ్లలో సోషల్ మీడియాలో పెట్టిన పోస్టులపై ఇప్పుడు కేసులు పెట్టి అరెస్ట్ చేస్తున్నారని అన్నారు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా ప్రతిపక్ష రాజకీయ నాయకులపై ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టి అరెస్టు చేస్తున్నారని అన్నారు. ఎస్సీ, ఎస్టీ కేసుల్లో ఎటువంటి విచారణ లేకుండానే ఫిర్యాదు మేరకు కేసు నమోదు చెయ్యాలని అన్నారు. నిందితుల్ని అరెస్టు చెయ్యాలని సుప్రీమ్ కోర్టు చెప్పినప్పటికీ పోలీసు అధికారులు సుప్రీం కోర్టు ఉత్తర్వులను పక్కన పెట్టేసారని అన్నారు. స్థానిక డీఎస్పిలకు ఎస్సీ, ఎస్టీ కేసుల మీద రాజకీయ ఒత్తిళ్ళు ఉంటున్నాయని, అందుకే గతంలోలా ప్రతి జిల్లాకూ ఇద్దరు ఎస్సీ, ఎస్టీ సెల్ డీఎస్పీలను నియమించాలని కోరారు. ఎస్సీలను చీల్చడం కోసం కమీషన్ వేస్తానంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, ఎస్సీ, ఎస్టీల సంక్షేమం, హక్కుల కోసం ఎస్సీ, ఎస్టీ కమీషన్లకు నూతన చైర్మన్లను నియమించాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ కమిషన్లకు జ్యూడిషియల్ పవర్ ఉండేలా అసెంబ్లీలో చర్చించాలని కోరారు. చట్టం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాల మహానాడు ప్రధాన కార్యదర్శి కాకుమాను రవి, దళిత నాయకులు ఎరమాల శ్రీనివాసరావు, ఎర్రమోతు నారాయణ, బొనిగల యోగయ్య, రత్న కుమార్, శేషయ్య ఉన్నారు.

పోలీసుస్టేషన్‌ను తనిఖీ చేసిన డీఎస్పీ

ప్రజాశక్తి - ఇంకొల్లు

స్థానిక పోలీసు సర్కిల్ కార్యాలయంతోపాటు పోలీసు స్టేషన్‌ను చీరాల డిఎస్‌పి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిఐ రమణయ్య, ఎస్ఐ సురేష్‌కు పలు సూచనలు చేశారు. స్టేషన్ వచ్చిన బాధితుల ఫిర్యాదులను పరిశీలించి కేసులు నమోదు చేసి బాధితులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు. పెండింగ్ కేసుల గురించి సిఐ రమణయ్యను వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ల రికార్డులు పరిశీలించారు.



సిబ్బందితో మాట్లాడుతున్న చీరాల డిఎస్‌పి

మద్యం అక్రమంగా అమ్మితే చర్యలు

ప్రజాశక్తి - చీరాల

మద్యం అక్రమంగా తరలిస్తున్న వ్యక్తిని ఎక్సైజ్ పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ ఆదేశాల మేరకు సిఐ పి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఎస్ఐ బి శ్రీహరి సిబ్బందితో దాడులు నిర్వహించారు. కొత్తపాలెం, వైకుంఠపురం, పాపారాజుతోట, గాంధీ నగర్ ప్రాంతాల్లో తనిఖీలు చేశారు. దండుబాటలోని జాలమ్మ గుడి సమీపంలో పులగూర స్వర్ణ ఈశ్వరరావు అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద 14మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు.



విద్యార్థినిని అభినందిస్తున్న వనమ రామకృష్ణరావు

అమెజాన్ ఇంటర్న్‌షిప్‌కు ఎంపిక

ప్రజాశక్తి - వేటపాలెం

సెయింట్ ఆన్స్ ఇంజినీరింగ్ కాలేజీ విద్యార్థిని అమెజాన్ కంపెని ఇంటర్న్‌షిప్‌కు ఎంపికైనట్లు కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ ఎస్ లక్ష్మణరావు తెలిపారు. అమెజాన్ కంపెని సాఫ్ట్వేర్ డెవలప్మెంట్ ఇంజినీర్ ఇంటర్న్‌కు నిర్వహించిన ఎంపికల్లో బిటెక్ డెటాసైన్స్ విభాగంలో ఆఖరి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని గోపు సింధూజ ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ కె జగదీష్ బాబు తెలిపారు. ఈ పరీక్షకు అమెజాన్ కంపెనీ ఎపిలోని అనేక కళాశాలల విద్యార్థులకు ఆన్లైన్లో ఇంటర్వ్యూలు నిర్వహించగా అందులో వరుసగా జరిగిన 3రౌండ్ల పరీక్షలను నెగ్గి సాఫ్ట్వేర్ డెవలప్మెంట్ ఇంజినీర్ ఇంటర్న్‌గా సింధూజ ఎంపికైనట్లు తెలిపారు. ఈ ఇంటర్న్‌షిప్ 6నెలలు ఉంటుందని తెలిపారు. ఎంపికైన విద్యార్థినికి నెలకు రు1.10లక్షల వేతనం, ఇతర సౌకర్యాలు ఇస్తారని ప్రాంగణ ఎంపికల అధికారి నూతలపాటి పూర్ణచంద్రరావు తెలిపారు. బెంగుళూరులోని అమెజాన్ కంపెని కార్యలయంలో రానున్న జనవరిలో చేరవలసి ఉంటుందని తెలిపారు. అమెజాన్ కంపెని సాఫ్ట్వేర్ డెవలప్మెంట్ ఇంజినీర్ల క్యాంపస్ ఎంపికల్లో ఎంపికైన విద్యార్థిని గోపు సింధూజకు డేటా సైన్స్ విభాగాధిపతి కె సుబ్బారావు, సి సుబ్బారావు, డైరక్టర్ (అక్రిడిటేషన్స్), హెచ్ఒడిలు అభినందించారు.



తార్పాలిన్ పట్టలు పంపిణీ చేస్తున్న డిబిఆర్సి ప్రతినిధులు

టార్పాలిన్ పట్టలు పంపిణీ

ప్రజాశక్తి - చీరాల

మండలంలోని స్వర్ణ రోడ్డు కాలువ కట్టపైన గుడిసెలు ఏర్పాటు చేసుకొని నివసించే 30కుటుంబాలకు దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో టార్పలిన్ పట్టలను బుధవారం పంపిణీ చేశారు. ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షులు గుమ్మడి ఏసురత్నం, లూథరన్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ గారపాటి పుష్పరాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటికీ కొన్ని వర్గాల ప్రజలు సౌకర్యాలకు దూరంగా బ్రతకడం విచారకరమని అన్నారు. అటువంటి వారికి దళిత బహుజన రిసోర్స్ సెంటర్ పనిచేయడం అభినందనీయమని అన్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకునే దిశగా చైతన్యం చేయాలని కోరారు. తమ బిడ్డలను విధిగా అంగన్వాడి, పాఠశాలలకు పంపించాలని హితువు పలికారు. డిబిఆర్సి ఏరియా కోఆర్డినేటర్ వి భగవాన్ దాస్ మాట్లాడుతూ రోశయ్య బ్రిడ్జి కాలువ కట్టపై నివసిస్తున్న 30 కుటుంబాల్లో 20 మందికిపైగా ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు లేని పేదలు ఉన్నారని అన్నారు. ప్రభుత్వం నుండి వాటిని పొందే దిశగా డిబిఆర్సి కృషి చేస్తుందని తెలిపారు. వీరు నివసిస్తున్న గుడిసెలపైన చలి, వర్షం నుండి రక్షించే విధంగా తార్పాలిన్ పట్టలు ఉపయోగపడతాయని తెలిపారు. రూ.50వేల విలువ చేసే పట్టలను 30 కుటుంబాలకు అందజేసినట్లు తెలిపారు.

అపరాల సాగుపై రైతులకు అవగాహన

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

పొగాకు పంటకు ప్రత్యామ్నాయంగా పప్పు దినుసులు సాగు చేయడం ద్వారా రైతులు మంచి లాభాలు గడించవచ్చని మార్టూరు ఎడిఎ కెవి శ్రీనివాసరావు తెలిపారు. మండలంలోని బొబ్బేపల్లి గ్రామంలో ఏఓ వీరగంధం కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కల్పించారు. పొగాకు అధికంగా సాగు చేయడం వలన డిమాండ్ తగ్గి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని చెప్పారు. ఆరోగ్య రీత్యా కూడా పొగాకు పంటను పండించడం తగ్గించి అందుకు బదులుగా పప్పు దినుసులైన అపరాలు, మొక్కజొన్న, పంటలు సాగు చేసుకుని రైతులు అధిక దిగుబడి సాధించవచ్చని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఫసల్ బీమా యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బీమా చేసుకోవటం ద్వారా ఏ పంటలకు నష్టపరిహారం అందుతుంది, వాటి ప్రీమియం వివరాలను రైతులకు అధికారులు తెలిపారు. శనగ పంటకు గ్రామం యూనిట్ కాగా, వరి మొక్కజొన్న, జొన్న, పెసర, మినుము పంటకు మండలాన్ని యూనిట్ గా తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎకరా శనగ పంటకు రూ.84, వరి రూ.126, మొక్కజొన్న రూ.105, మినుము రూ. 60, పెసర పంటకు రూ.36 చొప్పున ప్రీమియంగా చెల్లించాలని తెలిపారు. డిసెంబర్ 15లోపు అన్ని పంటలకు ప్రీమియం చెల్లించాలని, ఒక్క వరి పంటకు మాత్రం డిసెంబర్ 31 ప్రీమియం చెల్లించాలని తెలిపారు. కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారి హనుమంతు నాయక్, ఎంపీటీసీ దండా హరిబాబు, రైతులు పాల్గొన్నారు.

యద్దనపూడి : మండలంలోని పూనూరు, గన్నవరం గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎఓ ఎన్ మేరిమ్మ మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి సాధించే సహాలు, సూచనలు చేయడం పొలం పిలుస్తోంది కార్యక్రమ ఉద్దేశమని అన్నారు. ప్రధాన మంత్రి పసల్ భీమా యోజన గురించి వివరించారు. ఇన్సూరెన్స్ ప్రీంయం ఎకర శనగకు రూ.84, మొక్క జొన్నకు రూ.105 చెల్లించాలని అన్నారు. కార్యక్రమంలో గన్నవరం ఎంపిసి సతీష్ కుమార్, రాము, కోటి బాబు, పవన్ కుమార్, విస్తరణ అధికారి మధుప్రియ పాల్గొన్నారు.



మార్టూరులో మాట్లాడుతున్న ఎడిఎ శ్రీనివాసరావు

మేదరమెట్ల : మండలంలోని తిమ్మన్నపాలెం, ఎర్రబాలెం గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో ఎడిఎ కె ధనరాజ్ రైతులతో మాట్లాడారు. పొగాకు సాగు తగ్గించాలని అన్నారు. పొగాకు విపరీతంగా సాగు చేయడం వల్ల అధిక దిగుబడి వచ్చి పంటకు గిట్టుబాటు ధర రాని పరిస్థితి ఏర్పడుతుందని చెప్పారు. పొగాకుకు ప్రత్యామ్నాయంగా శనగ, మినుము, పెసర వంటి వాణిజ్య పంటలు వేసి రైతులు లాభాలు పొందాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఎఓ పి శ్రీనివాసరావు, సంచాలకులు షేరిఫ్, సర్పంచులు సాదినేని విజయలక్ష్మి, సత్యనారాయణ పాల్గొన్నారు.

అద్దంకి : వరి, మొక్కజొన్న, శనగ పంటలకు ప్రధానమం త్రి ఫసల్ భీమా చేయించుకోవాలని ఎఓ కొర్రపాటి వెంకటకృష్ణ తెలిపారు. వరికి రూ.126, మొక్కజొన్నకు రూ.105, శనగకు రూ.84 ఎకరాకు చెల్లించాలని తెలిపారు. మొక్కజొన్న, శనగకు డిసెంబర్ 15, వరికి డిసెంబర్ 31వరకు గడువు ఉన్నట్లు తెలిపారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని, రైతులు మద్దతు ధరకు అమ్ముకోవాలని సూచించారు. ఉద్యాన అధికారి ఎస్ దీప్తి మాట్లాడుతూ బిందు, తుంపర సేద్య పరికరాలకు రాయితీ అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు రఫీ పాల్గొన్నారు.

నగరం : మండలంలోని తోటపల్లి పంచాయితీలో 'పొలం పిలుస్తుంది' బుధవారం నిర్వహించారు. ఎఓ వి రమేష్ బాబు రైతులతో మాట్లాడారు. రబీ సీజన్‌లో అపరాల యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించి, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై వివరాలు తెలిపారు. వరి మద్దతు ధరలను ప్రకటించారు. సాధారణ రకం క్వింటాల్‌కు రూ.2300, 75 కిలోల బస్తా రూ.1725, గ్రేడ్ 'ఏ' రకం క్వింటాల్‌కు రూ.2320, 75 కిలోల బస్తా రూ.1740 నిర్ణయించినట్లు తెలిపారు. ఈ పంట నమోదు చేసి కెవైసి పూర్తి చేసిన రైతుల నుండి మాత్రమే ధాన్యం కొనుగోలు జరుగుతుందని పేర్కొన్నారు. రైతులు పంటల భీమా చేసుకోవాలని, ఇది నామమాత్రపు చెల్లింపుతోనే అందుబాటులో ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఎఇఓ కె నాగ శ్రీనివాసరావు, ఎంపీఈఓ ధన్యత, సర్పంచ్ కొనకాల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

భట్టిప్రోలు : మండలంలోని పెదపూడి, మూల్పూరు గ్రామాల్లో బుధవారం పొలంబడి నిర్వహించారు. రైతులు హార్వెస్టర్ ద్వారా కోతలు కోస్తున్న పంటను వ్యవసాయాధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎఓ లోకేశ్వరి మాట్లాడుతూ కేటాయించిన మద్దతు ధరకే ధాన్యాన్ని విక్రయించకోవాలని సూచించారు. బాపట్ల డిఆర్సి కేంద్ర సహాయ సంచాలకులు సయ్యద్ అక్తర్ హుస్సేన్ మాట్లాడుతూ రానున్న రబీ సీజన్‌కు రైతులు సాగు చేసే పంటలపై బీమా చేయించుకోవాలని చెప్పారు. సచివాలయంలో రైతులు పొలం పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ పుస్తకం జిరాక్స్‌లను తీసుకువెళ్లి పంట బీమా నమోదు చేయించుకుని బీమా చెల్లించాల్సి ఉందన్నారు. రభీ సీజన్లో రైతులు సాగు చేసే జొన్న, మొక్కజొన్న పంటలపై వినియోగించాల్సిన ఎరువులు, సస్యరక్షణ చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

కొల్లూరు : రైతులు దళారులకు ధాన్యాన్ని అమ్మి నష్టపోవద్దని ఎఓ ఆర్ వెంకటేశ్వరరావు తెలిపారు. మండల కేంద్రమైన కేటీ కాలనీ, కొల్లూరు రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణ కొనుగోలు అంశాలపై రైతులకు వివరించారు. బస్తాకి రూ.150 వరకు రైతులు నష్టపోయే పరిస్థితి ఉన్నదని, కావున రైతులు తొందరపడి దళారులకు అమ్మి నష్టపోవద్దని తెలిపారు. కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా, మండల స్థాయి అధికారులతో మాట్లాడారని తెలిపారు. 23 నుండి తుఫాను అలర్ట్ ఉన్నందున ఎవరైనా రైతులు వరి పంట కోతలు చేపట్టాలంటే 21వరకు మాత్రమే కంబైన్డ్ హార్వెస్టర్ మిషన్ ద్వారా హార్వెస్టింగులు చేసుకుని ఒక వారం తరువాత మరల కోతలు మొదలు పెట్టుకోమని తెలిపారు.

మత్స్యకారులు హాజరుకావాలి

ప్రజాశక్తి - నిజాంపట్నం

ప్రపంచ మత్స్యకార దినోత్సవం సందర్భంగా మత్స్యకారులు అందరికీ అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచ మత్స్యకార దినోత్సవం సందర్భంగా గురువారం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రం నందు జరుగునున్న వేడుకల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హాజరవుతున్నందున నియోజకవర్గ పరిధిలోని మత్స్యకారులు, మత్స్యకార నాయకులు, బోటు యూనియన్ సభ్యులు హాజరు కావాలని కోరారు.

యువతకు ఉపాధి కల్పించాలి

ప్రజాశక్తి - చీరాల

నిరుద్యోగ మాల యువతకు మాల కార్పొరేషన్ ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించి, అభివృద్ధికి కృషి చేయాలని జనసేన ఉమ్మడి ప్రకాశం జిల్లా కార్యదర్శి గూడూరు శివరామ ప్రసాద్ కోరారు. మాల కార్పొరేషన్ చైర్మన్‌గా పెదపూడి విజయ్ కుమార్ మంగళగిరిలో బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మర్యాద పూర్వకంగా బుధవారం కలిశారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి పదవి బాధ్యతను అప్పగించిన సిఎం చంద్రబాబుకు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సంఘమిత్ర సేవా సొసైటీ అధ్యక్షులు గుమ్మడి సూర్య ప్రకాష్, వేటపాలెం జనసేన అధ్యక్షులు ఉగ్గిరాల మార్కండేయులు, జనసేన పట్టణ నాయకులు అనుముకొండ కిషోర్ పాల్గొన్నారు.

గిరిజన ఉద్యమ పితామహుడు బిర్సా ముండా

ప్రజాశక్తి - వేటపాలెం

బ్రిటిష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా గిరిజన హక్కులకై పోరాడిన ఉద్యమ పితా మహునిగా బిర్సా ముండా చరిత్రలో నిలిచిపోయారని పలువురు వక్తలు కొనియాడారు. మండలంలోని పందిళ్ళపల్లి జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో హెచ్‌ఎం ఎం శేఖరరావు అధ్యక్షతన బుధవారం ఆయన జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ నారాయణస్వామి, ఎంఇఓ జె సుబ్బయ్య మాట్లా డుతూ ఉత్తరాదిన ఝూరండ్, బీహార్, పశ్చిమ బెంగాల్, చత్తీస్‌ఘడ్ వంటి రాష్ట్రాల్లో గిరిజనుల్లో చైతన్యం పెరిగేలా రాజీలేని కృషి చేశారని అన్నారు. ఎస్‌ఎంసి చైర్మన్ చెరుకూరు రాంబాబు, సీనియర్ ఉపాధ్యాయులు కటకం వెంకటనారాయణ, ఎద్దు రత్నం, కర్ణ నాగేశ్వరరావు పాల్గొన్నారు.



ఆఫీసు బయట వృద్ధ దంపతులతో తహశీల్దారు సింగారావు

ప్రజల వద్దకే తహశీల్దార్

ప్రజాశక్తి - పంగులూరు

కార్యాలయంలోకి రాలేని వృద్ధుల సమస్యలు వినేందుకు ఆయనే బయటికి వచ్చి వారి సమస్యల విని తహశీల్దారు పి సింగారావు పరిష్కారం చూపుతున్నారు. తహశీల్దారు కార్యాలయం ముందు 'ప్రజాశక్తి'కి కనిపించిన సంఘటనే ఇందుకు ఉదాహరణ. మండలంలోని చందలూరు గ్రామానికి చెందిన వృద్ధ దంపతులు పెంట్యాల లక్ష్మీకాంతయ్య, సౌభాగ్యమ్మ తహశీల్దారు కార్యాలయానికి వచ్చారు. వృద్ధులైన వీరు కార్యాలయంలోకి వెళ్లడానికి కష్టమవడంతో ఆయనే వచ్చి ఆఫీసు ముందు కుర్చీ వేసుకుని, వారిద్దరికీ కుర్చీలు వేయించి వారి సమస్యను తెలుసుకున్నారు. వారి భూ సమస్యను క్షుణ్ణంగా తెలుసుకొని ఒక విఆర్‌ఓను పిలిచి, ఆ సమస్యను పూర్తిగా స్టడీ చేయాలని, దాని పరిష్కారానికి కూడా సూచనలు చేయాలని కోర్టు కాగితాలను ఇచ్చి ఆయనకు బాధ్యత అప్పగించారు. తహశీల్దారు నేరుగా కార్యాలయం ముందుకు వచ్చి తమ సమస్య తెలుసుకున్నందుకు వృద్ధ దంపతులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కాలంలో తహశీల్దారు సింగారావు కొన్ని సమస్యలు పరిష్కారానికి నేరుగా సమస్య ఉన్న దగ్గరకు వెళ్ళటం, సమస్యను పరిశీలించి వెంటనే పరిష్కరిస్తున్నారు.

సుబ్రమణ్యంకు అదనపు బాధ్యతలు

ప్రజాశక్తి - వేటపాలెం



ఎంపిడిఓ శివసుబ్రమణ్యం

ప్రజజా సేవలు అందించేం దుకు సిద్ధంగా ఉంటామని ఇన్చార్జి ఎంపిడిఓ శివ సుబ్రహ్మణ్యం అన్నారు. చీరాల ఎంపిడిఓగా ఉన్న ఆయన బుధ వారంవేటపాలెం ఎంపి డిఓగా అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఎంపిడిఓ ఎం రాజేష్ బాబు ఆస్వస్థతకు గురై విజయవాడ ప్రైవేటు వైద్యశాల్లో చికిత్స పొందుతున్న నేపథ్యంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వేటపాలెం ఎంపిడిఓగా బాధ్యతలు స్వీకరించిన ట్లు తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న సర్వేలు సిబ్బందితో నిర్దిష్ట కాలంలో పూర్తి చేస్తామని అన్నారు. సచివాలయం ద్వారా ప్రజలకు అవసరమైన సేవలు పారదర్శకంగా అందిస్తామని అన్నారు. కార్యక్రమంలో సూపరెంటెంట్ ఎంవిఎస్ శర్మ, ఈఓపీఆర్డి ఎ శ్రీనివాసరావు, యుడిసిపి మస్తాన్ శ్రీధర్ పాల్గొన్నారు.

గృహహింస కేసు నమోదు

ప్రజాశక్తి - వేటపాలెం

భర్త, అత్త మానసికంగా, శారీరకంగా వేధిస్తున్నారంటూ ఓ మహిళ పోలీసులను ఆశ్రయించింది. గృహ హింస కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ మీసాల వెంకటేశ్వర్లు బుధవారం తెలిపారు. మండలంలోని పందిళ్ళపల్లికి చెందిన మహిళకు 2023 అక్టోబర్ 20న చీరాల మండలం బోయినవారిపాలెంకు చెందిన నక్కల రామకృష్ణాతో వివాహం జరిగింది. ఆరు నెలల నుండి భార్యను తల్లి, తోబుట్టువుతో కలిసి అదనపు కట్నం తీసుకురావాలని హింసిస్తున్నట్లు పిర్యాదులో పేర్కొన్నారు. రోజు మద్యం సేవించి చిత్రహింసలకు గురి చేస్తున్నట్లు తెలిపారు. సమగ్ర విచారణ చేసి దర్యాప్తు చేపట్టనున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

భూముల రీసర్వేతో సమస్యలు పరిష్కారం

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలో భూముల రీ సర్వే జరిగిన గ్రామాల్లో వచ్చిన సమస్యలను డిసెంబర్ 15లోపు పరిష్కరిస్తామని తహశీల్దారు పి సింగారావు తెలిపారు. ఇందుకోసం రెవెన్యూ సిబ్బందితో బృందాలు తయారు చేసినట్లు తెలిపారు. మండలంలోని చందలూరు పంచాయతీలో రీ సర్వే సమస్యలు ఆయన పర్యవేక్షించారు. కస్యాపురం, రేణింగవరం, అలవలపాడు, చందలూరు, తూర్పు కొప్పెరపాడు, కోటపాడు గ్రామాల్లో భూముల రీ సర్వే జరిగిందని తహశీల్దారు చెప్పారు. రీ సర్వే జరిగిన ఆరు గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి 453 సమస్యలు గుర్తించినట్లు తెలిపారు. వీటి పరిష్కారం కోసం గ్రామ స్థాయిలో విఆర్‌ఓ, సర్వేయర్‌ను ఒక బృందంగా నియమించి, మండల స్థాయిలో పరిశీలన కోసం రీ సర్వే, మండల సర్వేయర్, ఆర్‌ఐ, సీనియర్ అసిస్టెంట్‌ను పర్యవేక్షణ అధికారులుగా నియమించినట్లు చెప్పారు. డిసెంబర్ 15లోగా రీ సర్వే సమస్యలు పరిష్కరించే దిశగా ఈ బృందాలు పనిచేస్తున్నాయని అన్నారు. చందలూరులో 181 రీ సర్వే సమస్యలు గుర్తించామని చెప్పారు. కార్యక్రమంలో మండల సర్వేయర్ సురేష్, విఆర్‌ఓ పరశు రామిరెడ్డి, గ్రామ సర్వేయర్ నాగార్జున పాల్గొన్నారు.



రీ సర్వే సమస్యలు పరిష్కరిస్తున్న తహశీల్దారు సింగారావు

టిడిపి కో ఆర్డినేటర్‌గా రామకృష్ణ

ప్రజాశక్తి - పర్చూరు

తెలుగుదేశం సభ్యత్వ నమోదు నియోజకవర్గ కోఆర్డినేటర్ గా తిమ్మరాజుపాలెం గ్రామాలకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు గోరంట్ల రామకృష్ణ ను ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు నియమించారు. ఈ మేరకు బుధవారం ఆదేశాలు జారీ చేశారు. రామకృష్ణ మండల నాయకులు ఆయా మండలాల్లో సభ్యత్వ నమోదును వేగవంతం చేయాలని సూచించారు.

ఏలూరిని కలిసిన టిడిపి నాయకులు

ప్రజాశక్తి - ఇంకొల్లు

శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావును మండలానికి చెందిన టిడిపి నాయకులు పలువురు బుధవారం విజయవాడలో కలిసి అభినందనలు తెలిపారు. పూలమాల వేసి సత్కరించారు. కార్యక్రమంలో హనుమంతరావు, గుంజి వెంకట్రావు,

లబ్ధిదారులకు అవగాహన

ప్రజాశక్తి - నిజాంపట్నం

బొర్రావారిపాలెం, కూచినపూడి సచివాలయాల్లో హౌసింగ్ ఎఓ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఆవాస్ దివాస్, ఆవాస్ సప్తాహ్, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, గ్రామీణ్ పథకంపై లబ్ధిదారులకు ఎంపిడిఓ నాగలక్ష్మి అవగాహన కల్పించారు. సొంత ఇల్లు లేకుండా ఏ ఒక్కరూ ఉండకూడదనే ఆశయంతో ఇల్లు లేని పేదలందరికీ పీఎంఏవై పథకం కింద ఇల్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం సహకారం అందిస్తుందని అన్నారు. లబ్ధిదారులకు ప్రభుత్వం రూ.1.80లక్షలు అందిస్తుందని అన్నారు. ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు త్వరితగతిన తమ ఇళ్ల నిర్మాణాలను చేపట్టి పూర్తి చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ కేసన నాగ ముత్యాలమ్మ, సోమయ్య, బొర్రా సాంబశివరావు, కేసన మురళి, నల్లపాటి ఎల్లయ్య, సెక్రటరీలు స్రవంతి, వీరాస్వామి, విఆర్‌ఓ సుభాని పాల్గొన్నారు.

బాలికపై అత్యాచారం కేసులో

20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

బాలికపై అత్యాచారానికి పాల్పడిన కేసులో నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.10 వేలు జరిమానా విధిస్తూ ఒంగోలు పోక్సో కోర్టు న్యాయమూర్తి టి.రాజావెంకటాద్రి తీర్పు ఇచ్చారు. బాపట్ల జిల్లా, చిన్నగంజాం మండలం సంతరావూరులోని మాదిగ పల్లెలో రెండో తరగతి చదువుకుంటున్న ఆరేళ్ల బాలిక 2018 మార్చి 20న మధ్యాహ్నం సుమారు రెండు గంటల సమయంలో పాఠశాల వద్ద ఆడుకుంటుండగా అదే గ్రామానికి చెందిన 57 సంవత్సరాల వయస్సు గల దుడ్డు చిన్నబ్బాయి బాలికకు మాయమాటలు చెప్పి స్కూలు వెనక ఉన్న తుమ్మ చెట్లలోనికి తీసుకొని వెళ్లి అత్యాచారం చేశాడు. బాలిక తల్లి ఫిర్యాదుమేరకు చిన్నగంజాం పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. అప్పటి చీరాల డిఎస్పి వి.శ్రీనివాసరావు దర్యాప్తు చేశారు. నిందితుడిపై మోపబడిన అభియోగాన్ని తగిన సాక్ష్యాధారాలతో నిరూపించి అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపారు. స్పెషల్ పిపి.వెంకటేశ్వర్లు కోర్టులో వాదించి నిందితునిపై మోపబడిన నేరాన్ని తగిన సాక్ష్యాధారాలతో నిరూపించారు. సాక్ష్యం, దర్యాప్తు అధికారి సేకరించిన భౌతిక ఆధారాలను పరిగణలోకి తీసుకొని బుధవారం నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.10 వేలు జరిమానా విధిస్తున్నట్లు న్యాయమూర్తి టి.రాజా వెంకటాద్రి తీర్పు ఇచ్చారు. బాధితురాలికి ప్రభుత్వం నుండి రూ.7 లక్షలు నష్టపరిహారం ప్రకటించారు.

మతతత్వ బిజెపిని సాగనంపటమే లక్ష్యం

సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్

ప్రజాశక్తి-పామూరు



మాట్లాడుతున్న సయ్యద్ హనీఫ్

మతతత్వ బిజెపి పార్టీని ఇంటికి సాగనంపటమే కమ్యూనిస్టు లక్ష్యమని సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మండ్ల వెంకటేశ్వర్లునగర్ పేరుతో సిపిఎం ఆరో మహాసభ పట్టణంలోని అమ్మ ఫంక్షన్ హాలులో షేక్ ఖాదర్‌బాషా అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా హనీఫ్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పడి ప్రజలపై అధిక భారాలు మోపాయన్నారు. జాతీయ ఉపాధి పథకంలో కూలీలకు శ్రమకు తగ్గ ఆదాయం రావటం లేదన్నారు. బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు వ్యక్తులకు ధారదత్తం చేస్తుందని ఆరోపించారు. చేతివృత్తులు కనుమరుగై పోతున్నాయన్నారు. వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ పేరుతో 18 వేల కోట్ల రూపాయలు ప్రజలపై భారం మోపిందని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి సిపిఎం ఆధ్వర్యంలో ఉద్యమాలు, పోరాటాలు చేయటానికి కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. మహాసభకు ముందుగా సిపిఎం సీనియర్ నాయకులు ఎస్కే మీరావాలి జెండా ఆవిష్కరణ నిర్వహించారు. జాతీయ నాయకులు సీతారాం ఏచూరి చిత్రపటానికి సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ పూలమాల వేసి నివాళులర్పించారు. మండల వెంకటేశ్వర్లు చిత్రపటానికి సిపిఎం సీనియర్ నాయకులు ఎం విర్రావు పూలదండ వేసి నివాళులర్పించారు.

ఒంగోలు డిపో వద్ద ఎస్‌డబ్ల్యుఎఫ్ ధర్నా

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్



ధర్నా చేస్తున్న ఎస్‌డబ్ల్యుఎఫ్ నాయకులు

ఆంధ్రప్రదేశ్ ప్రజారవాణా విభాగం ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని స్టాఫ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి ఎం.అయ్యపరెడ్డి డిమాండ్ చేశారు. పెండింగ్ సమస్యల పరిష్కారం కోరుతూ స్టాఫ్ వర్కర్స్ ఫెడరేషన్ ప్రకాశం రీజియన్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఒంగోలు కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. కార్యక్రమానికి బి.వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అయ్యపరెడ్డి మాట్లాడుతూ జీవో నెంబర్ 70, 71 సమూలంగా మార్పాలని, టిక్కెట్ తీసుకునే బాధ్యత ప్రయాణికులకు ఉండాలన్నారు. స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ రీజియన్ ప్రధాన కార్యదర్శి పి.శ్రీనివాసరావు మాట్లాడుతూ అన్ని కేటగిరిలలో పదోన్నతులు ఇవ్వాలన్నారు. సిఐటియు జిల్లా కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు మాట్లాడుతూ గ్యారేజ్ కార్మికులకు పనిచేసే వాతావరణం కల్పించాలన్నారు. కార్యక్రమంలో అల్లడి సుబ్బారావు, జగన్, హరిబాబు, డికె రావు, ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

మహా ధర్నాను జయప్రదం చేయాలి: సిఐటియు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్



ముఠా కార్మికులతో మాట్లాడుతున్న సుబ్బారావు

కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఖండిస్తూ ఈ నెల 26న ఒంగోలు, కలెక్టరేట్ వద్ద జరిగే మహా ధర్నాలో ముఠా కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు కోరారు. బుధవారం స్థానిక ఒంగోలు వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డులోని ముఠా కార్మికులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించాలన్నారు. రానున్న రోజులలో ఐక్య కార్యాచరణకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిఐటియు ఒంగోలు నగర కార్యదర్శి టి.మహేష్, యూనియన్ జిల్లా కార్యదర్శి కె.గోపి. నాయకులు వెంకట్రావు, చంద్ర, సంజీవయ్య, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

'సూర్యఘర్' కింద

లబ్ధిదారుల రిజిస్ట్రేషన్ల వేగం పెంచాలి

బాపట్ల ఎస్‌ఈ ఆంజనేయులు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా



సమావేశంలో పాల్గొన్న బాపట్ల ఎస్‌ఈ ఆంజనేయులు

ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన పథకం కింద లబ్ధిదారుల రిజిస్ట్రేషన్ వేగం పెంచాలని బాపట్ల విద్యుత్ శాఖ ఎస్‌ఈ జి ఆంజనేయులు కోరారు. బాపట్ల విద్యుత్‌శాఖ కార్యాలయంలో బుధవారం జరిగిన పీఎం సూర్య ఘర్ యోజన పథకం సమీక్ష సమావేశంలో ఎస్‌ఈ ఆంజనేయులు పాల్గొని పలు సూచనలు చేశారు. పీఎం సూర్యఘర్ యోజన పథకం కింద లబ్ధిదారులకు తగిన అవగాహన కల్పించి ధరఖాస్తులు ఎక్కువగా వచ్చేలా చూడడంతో పాటు రిజిస్టర్ చేయాలన్నారు. ఈ పథకం కింద డబ్బులు చెల్లించిన లబ్ధిదారులకు వెంటనే సోలార్ పలకాలు బిగించాలని సోలార్ కాంట్రాక్టర్లను ఎస్‌ఈ ఆంజనేయులు ఆదేశించారు. జిల్లాలో సూర్యఘర్ యోజన పథకం కింద ఇప్పటి వరకు జరిగిన రిజిస్ట్రేషన్ల గురించి సోలార్ కాంట్రాక్టులతో సమీక్ష చేశారు. బాపట్ల జిల్లాలో 1,599 విద్యుత్ వినియోగదారులు తమ గృహ అవసరాల కోసం ధరఖాస్తు పెట్టుకున్నారని అందులో 202 మంది మాత్రమే సోలార్ పలకాలను బిగించుకున్నారని తెలిపారు. ఈ పథకం కింద జిల్లాకు నిర్దేశించినటువంటి టార్గెట్స్‌ను అందుకోవాలంటే లబ్ధిదారులను మరింత ఎక్కువగా రిజిస్ట్రేషన్ చేయించాలన్నారు. ఇందుకోసం సూర్యఘర్ యోజన పథకం గురించి విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ప్రతి గ్రామాన్ని విద్యుత్ సిబ్బంది, సోలార్ కాంట్రాక్టర్స్ సందర్శించి వినియోగదారులకు ఈ పథకం మీద మరింత ఎక్కువ అవగాహన కల్పించాలని సమీక్ష సమావేశంలో సూచించారు. సమావేశంలో సూర్యఘర్ యోజన పథకం నోడల్ అధికారి తులసీరామ్, బాపట్ల డిఈ టి శ్రీనివాసరావు, ఏఈలు , జేఈలు , అకౌంట్స్ సిబ్బంది, సోలార్ కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

గృహ, పట్టణ వ్యవహారాల సమావేశంలో 'మాగుంట'

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

గృహ, పట్టణ వ్యవహారాల స్టాండింగ్ కమిటీ పర్యటనలో భాగంగా గోవా రాజధాని పనాజీలో బుధవారం సమావేశంలో కమిటీ ఛైర్మన్ ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు. గృహ, పట్టణ వ్యవహారాల శాఖ, ఆర్థిక శాఖ, పనాజీ మున్సిపల్ శాఖ, హడ్కో, సిపిడబ్ల్యుడి, ఎన్‌బిసిసి, ఎన్‌హెచ్‌బి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంకు, పలు శాఖలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఛైర్మన్, ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి పలు చర్చలలో పాల్గొన్నారు. కార్యక్రమంలో గృహ, పట్టణ వ్యవహారాల స్టాండింగ్ కమిటీ సభ్యులు హైబీ ఈడెన్, సాయోని ఘోష్, మాల రాజ్యలక్ష్మి షా, లవ్లీ ఆనంద్, డాక్టర్ గుమ్మా తనూజా రాణి, సత్పల్ బ్రహ్మచారి, కన్వర్సింగ్ తన్వర్, రాఘవ్ చడ్డా, దామల కిరణ్‌కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

పఠనాశక్తి జ్ఞాన సముపార్జనకు పునాది

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

పుస్తక పఠనం వికాసాన్ని, విజ్ఞానాన్ని అందిస్తుందని, చిన్నతనం నుంచే పఠనాసక్తితో భవిష్యత్తులో అవసరమయ్యే జ్ఞాన సముపార్జనకు సరైన పునాది వేసుకోవచ్చని సంయుక్త కలెక్టర్ ఆర్. గోపాల కృష్ణ పేర్కొన్నారు. బుధవారం ఒంగోలు జిల్లా గ్రంథాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో జెసి పాల్గొన్నారు. తొలుత సంయుక్త కలెక్టర్ గ్రంథాలయంలోని అన్ని విభాగాలను పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆదిలక్ష్మి, విశ్రాంత ఉప కలెక్టర్ పేరయ్య, విద్యార్థులు, ప్రజలు గ్రంథాలయ సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రకృతిని ప్రేమిద్దాం.. కాపాడదాం..: కలెక్టర్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధన కార్యక్రమం బుధవారం సూర్యలంక సమీపంలోని నగరవనంలో జరిగింది. జిల్లా కలెక్టర్ ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు నాటారు.. మరికొంతమంది జిల్లా అధికారులు ఒక్కొక్కరు ఒక్కొక్క మొక్కలు నాటారు. అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులంతా సహపంక్తిభోజనం చేశారు. కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, జిల్లా అటవీ శాఖ అధికారి ఎల్ భీమయ్య, బాపట్ల ఆర్డిఓ పి గ్లోరియా, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా



విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్

చెరుకుపల్లి మండలంలోని చెరుకుపల్లి, గుల్లపల్లి, కావూరులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, బాపట్ల పట్టణంలోని మున్సిపల్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ వెంకటమురళి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. చెరుకుపల్లి మండలంలో చెరుకుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ సందర్శించారు. ప్రధానోపాధ్యాయులు కె.లక్ష్మీనారాయణను ఆ పాఠశాలకు సంబంధించి టీచింగ్ మరియు నాన్ టీచింగ్ స్టాఫ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. తదుపరి చెరుకుపల్లి మండలం గుల్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి ఆ పాఠశాల నిర్వహణ పై కలెక్టర్ ఆరా తీశారు. కావూరి ఉన్నత పాఠశాల సందర్శించి టీచింగ్ మరియు నాన్ టీచింగ్ స్టాఫ్ వివరాలు, ఆయాతరగతులలో విద్యార్థుల సంఖ్య, పాఠశాల పనితీరు, వంటగదిని పరిశీలించారు. టాయిలెట్ల పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. బాపట్ల, పురపాలక సంఘ ఉన్నత పాఠశాలను సందర్శించి, విద్యార్థుల యొక్క సంఖ్య, ప్రస్తుత హాజరైన విద్యార్థుల సంఖ్య, ఆటస్థలం పరిశీలన, విస్తీర్ణం, క్రొత్తగా నిర్మాణం చేపట్టిన భవన వివరాలపై ఆరా తీశారు. భవనం త్వరగా పూర్తి చేయడానికి గుత్తేదారుడికి ఆదేశాలు ఇవ్వాలని సూచించారు. ఆయన వెంట జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, ఇన్ ఛార్జ్ జిల్లా విద్యా అధికారి చీరాల ఉప విద్యా అధికారి ఎ. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

తుపాను నేపథ్యంలో

భారీ వర్షాలు కురిసే అవకాశం

- అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలి..
- కలెక్టర్ జె.వెంకట మురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

తుపాను హెచ్చరిక నేపథ్యంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ప్రాణ నష్టం జరగకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. తుపాను హెచ్చరిక నేపథ్యంలో జిల్లా, మండలస్థాయి అధికారులతో కలెక్టర్ బుధవారం వీక్షణ సమావేశం నిర్వహించారు. మత్స్యకారులు వేట కోసం సముద్రంలోకి వెళ్లరాదని జిల్లా కలెక్టర్ ప్రకటించారు. బంగాళాఖాతంలో అల్పపీడన ద్రోని ఏర్పడటంతో వాతావరణ శాఖ నుంచి హెచ్చరికలు వచ్చాయన్నారు. అల్పపీడనం తపానుగా మారే అవకాశం ఉందన్నారు. ఈ నెల 27వ తేదీ వరకు సముద్రంలోకి మత్స్యకారులను వెళ్లనివ్వరాదని చెప్పారు. ఇప్పటికే వేటకు వెళ్లి ఉన్న మత్స్యకారులు వెంటనే బయటకు పిలిపించాలని ఆదేశించారు. ఒక్కరికి ప్రాణ నష్టం జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. చేతికి అందివచ్చిన ధాన్యం పంటను 22 నుంచి 27వ తేదీ వరకు కోయరాదన్నారు. రైతులకు అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, జిల్లా అధికారులు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ ఉద్యోగాలు..

అత్యంత పారదర్శకంగా భర్తీ

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

అంగన్‌వాడి కార్యకర్తలు, ఆయాల ఉద్యోగాల భర్తీ ప్రక్రియ అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. అంగన్‌వాడి కార్యకర్తలు, ఆయాల ఇంటర్వ్యూ కార్యక్రమం బుధవారం స్థానిక కలెక్టరేట్ ఆవరణలో జరిగింది. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగిన ఇంటర్వ్యూలకు 109 మంది అభ్యర్థులు హాజరయ్యారు. రెండు అంగన్వాడీ కార్యకర్తల ఉద్యోగానికి ముగ్గురు హాజరు కాగా, 44 ఆయాల ఉద్యోగాలకు 106 మంది హాజరయ్యారు. కార్యక్రమంలో మహిళ శిశు అభివద్ది శాఖ పీడీ ఉమా,డిఎమ్ అండ్ హెచ్‌వో డాక్టర్ విజయమ్మ,బాపట్ల ఆర్‌డివో పి గ్లోరియా, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.